



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — PEN POWER TELUGU DAILY — ప్రశ్నించడం మన హక్కు






సంపుటి : 11 సంచిక :142 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం సోమవారం 27 జనవరి 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :142 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM MON 27 JANUARY 2025 PRICE : 5/- RS

*Simultaneously Published form Visakhapatnam, Kakinada, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur*




# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు
- వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా
- విజయవాడ మున్సిపల్ గ్రౌండ్ లో జాతీయ జెండా ఎగురవేసిన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్
- గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**విజయవాడలో జాతీయ జెండా ఎగురవేసిన గవర్నర్ అబ్దుల్ నజీర్**

**పెన్ పవర్ డెస్క్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. వాడ వాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ మైదానంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారన్నారు. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. గత ప్రభుత్వం భారీ అప్పులు చేసి సమస్యలు సృష్టించిందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కు కేంద్రం నుంచి ప్రత్యేక ప్యాకేజీ వచ్చేలా ఈ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. స్వర్ణాంధ్ర విజన్ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని అన్నారు. ప్రజలకు ఆరోగ్యం, ఐశ్వర్యం, ఆనందం కలగాలనేదే తమ నినాదమని పేర్కొన్నారు. ప్రభుత్వ పది సూత్రాల అమలు ద్వారా అనుకున్న లక్ష్యాలు సాధిస్తామని ఆయన వివరించారు.

# ఢిల్లీలో ఘనంగా ... గణతంత్ర దినోత్సవ వేడుకలు

## జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి



- రిపబ్లిక్ డే సంబురం
- ఢిల్లీలో జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి
- చీఫ్ గెస్టుగా హాజరైన ఇండోనేషియా అధ్యక్షుడు 9 కిలోమీటర్ల మేర పరేడ్
- 31 శకటాల ప్రదర్శన మెరిసిన నారీశక్తి కవాతు

వివరాలు 2లో..

## కడపలో ఫ్లెక్సీ వార్.. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు యాంటీగా బ్యానర్లు



**పెన్ పవర్ డెస్క్:** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు బిగ్ షాక్..కడపలో ఆర్ట్స్ కాలేజీ వద్ద డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఉద్దేశిస్తూ ఫ్లెక్సీలు వెలిశాయి. 21తో గేమ్ ఛేంజర్ అవ్వలేం..50 తీసుకోవాలి అంటూ బ్యానర్లు పెట్టారు. మరోవైపు వైసీపీ కార్యకర్తలు భయపడరని.. జై జగన్, జోహార్ వైఎస్సార్ అంటూ ఫ్లెక్సీలు కట్టారు. దీంతో కడపలో హాట్ టాపిక్ గా ఫ్లెక్సీల వ్యవహారం మారింది. మరి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , జగన్ కు సంబంధించిన ఫ్లెక్సీలు ఎవరు ఏర్పాటు చేశారనే దానిపై ఇంకా క్లారిటీ రాలేదు.

## రాజ్ భవన్ లో ఎట్ హోం... హాజరైన చంద్రబాబు, పవన్, లోకేశ్...

- రిపబ్లిక్ డే వేడుకల అనంతరం విజయవాడలో ఎట్ హోం కార్యక్రమం
- హాజరైన కూటమి ప్రభుత్వ పెద్దలు, ఉన్నతాధికారులు, న్యాయమూర్తులు
- అతిథులకు అల్పాహార విందు ఇచ్చిన గవర్నర్ అబ్దుల్ నజీర్

**పెన్ పవర్ డెస్క్:** రిపబ్లిక్ డే వేడుకలు ముగిసిన అనంతరం, విజయవా డ రాజ్ భవన్ లో ఎట్ హెూం కార్యక్రమం నిర్వహించారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ కార్యక్రమానికి కూటమి ప్రభుత్వ ప్రము ఖులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, న్యాయమూర్తులు తదితరులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తన అర్ధాంగి

వివరాలు 2లో..



## రిపబ్లిక్ డే పరేడ్ లో ఏపీ శకటం కాన్సెప్ట్ ఇదే!

- ఢిల్లీలోని కర్తవ్య పథ్ లో రిపబ్లిక్ డే వేడుకలు
- ఏటికొప్పాక బొమ్మలు కాన్సెప్ట్ తో ఏపీ శకటం
- అందరి దృష్టిని ఆకర్షించిన ఏపీ శకటం

**పెన్ పవర్ డెస్క్:** భారత రిపబ్లిక్ డే (జనవరి 26) సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలోని కర్తవ్య పథ్ లో నిర్వహించిన పరేడ్ కార్యక్రమం దేశ సమగ్రతను, సత్తాను, సాంస్కృతిక వైవిధ్యాన్ని, రక్షణ రంగ పాటవాన్ని చాటేలా అత్యంత ఘనంగా సాగింది. ఈ రిపబ్లిక్ డే పరేడ్ లో వివిధ రాష్ట్రాల శకటాలు అందరినీ అలరించాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి కూడా శకటం ఈ పరేడ్ లో పాల్గొంది. ఏపీ శకటాన్ని ప్రఖ్యాత ఏటికొప్పాక లక్క బొమ్మల కాన్సెప్ట్ తో రూపొందించారు. ఎటు చూసినా నునుపుగా ఉండేలా తయారు చేసే

వివరాలు 2లో..



## ఘోర రోడ్డు ప్రమాదం... అదుపుతప్పి ఆటోలపై పడిన కంటైనర్.. ఏడుగురు మృతి




**పెన్ పవర్ డెస్క్:** వరంగల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మామునూరు పీఎస్ సమీపంలో రైలు పట్టాల లోడ్ తో వస్తున్న కంటైనర్ అదుపుతప్పి ఎదురుగా వస్తున్న ఆటోలపై పడింది. ఈ ప్రమాదంలో ఐదుగురు స్పాట్ లోనే చనిపోగా..ఇద్దరు

వివరాలు 2లో..

## ఏటికొప్పాక బొమ్మలతో ఏపీ శకటం... కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం



- ఢిల్లీలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు
- ఏటికొప్పాక బొమ్మలతో కూడిన ఏపీ శకటం ప్రదర్శన
- రాష్ట్రం గర్వించదగిన అంశం అంటూ పవన్ స్పందన

**పెన్ పవర్ డెస్క్:** ఢిల్లీలో నిర్వహించిన రిపబ్లిక్ డే వేడుకల్లో ఏటికొప్పాక బొమ్మలతో కూడిన ఏపీ శకటాన్ని ప్రదర్శించడం పట్ల డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. దేశ రాజధాని ఢిల్లీలోని కర్తవ్య పథ్ లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ పతాకాన్ని ఎగురవేసిన అనంతరం గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఏపీకి సంబంధించి ప్రపంచ ప్రసిద్ధి గాంచిన ఏటికొప్పాక లక్క బొమ్మలను ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన శకటం ప్రదర్శించడం రాష్ట్రం గర్వించదగిన అంశం అని పేర్కొన్నారు. ఏటికొప్పాక బొమ్మలకు ప్రాచుర్యం

వివరాలు 2లో..

## నాకు 'పద్మభూషణ్' ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు



**పెన్ పవర్ డెస్క్:** సినీ రంగంలో విశేష రీతిలో విజయాలు అందుకుంటూ, అటు రాజకీయ రంగంలోనూ, మరోవైపు సామాజిక సేవా దృక్పథంలోనూ తనదైన రీతిలో ముందుకు వెళుతున్న నందమూరి బాలకృష్ణను పద్మభూషణ్ పురస్కారం వరించిన సంగతి తెలిసిందే. కేంద్రం నిన్న బాలయ్యకు పద్మభూషణ్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో, బాలకృష్ణ స్పందించారు. తనకు పద్మభూషణ్ అవార్డు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని వెల్లడించారు. తనకు పద్మ అవార్డు ప్రకటించగానే, ఎంతోమంది స్పందించి మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారని,

వివరాలు 2లో..

- పద్మ పురస్కారాలు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం
- నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్
- అందరికీ వినమ్రంగా ధన్యవాదాలు తెలిపిన బాలయ్య
- ముఖ్యంగా, అభిమానులకు ఎప్పటికీ రుణపడి ఉంటానని వెల్లడి

## పేదలకు గృహనిర్మాణ శాఖ మంత్రి గుడ్ న్యూస్



- త్వరలో పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల చొప్పున స్థలాలు అందజేస్తామన్న మంత్రి కొలుసు పార్థసారథి
- రాష్ట్ర వ్యాప్తంగా 1.14 లక్షల గృహ నిర్మాణాలు పూర్తయ్యాయన్న మంత్రి పార్థసారథి
- ఫిబ్రవరి 1న సీఎం చేతుల మీదుగా లబ్దిదారులకు ఇళ్లు అప్పగింత

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

### ఢిల్లీలో హంగ్... పార్టీలకు ఖంగ్ ?

మరో పది రోజులలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. మొత్తం డెబ్బై స్థానాలు ఉండే శాసనసభకు ఫిబ్రవరి 5న పోలింగ్ జరుగుతోంది. అదే నెల 8వ తేదీన ఫలితాలు వెలువడతాయి. ఈసారి ఢిల్లీ ఎన్నికల పోరు రసవత్తరంగా సాగుతోంది.

అధికారంలో ఉన్న ఆప్ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీల మధ్య హోరాహోరీగా పోటీ నడుస్తోంది. మధ్యలో కాంగ్రెస్ కూడా చేరింది. ఆ పార్టీకి కొన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో మంచి బలం ఉంది. పదిహేనేళ్ళ పాటు ఢిల్లీని ఏలిన కాంగ్రెస్ కి కొన్ని వర్గాలలో బలమైన ఓటు బ్యాంక్ ఉంది.దాంతో కీలకమైన అసెంబ్లీ నియోజకవర్గాలలో త్రిముఖ పోరు సాగుతోంది. కాంగ్రెస్ ఈ భీకరమైన పోరులో గెలుస్తుందా అంటే ఏమో తెలియదు కానీ ఆ పార్టీ ఓట్లు గణనీయంగా పట్టుకుని పోతే అది అంతిమంగా ఆప్ అధికారానికి చేటు తెస్తుంది అని అంటున్నారు.ఇక బీజేపీ విషయం తీసుకుంటే 2020 అసెంబ్లీ ఎన్నికల కంటే కూడా ఈసారి బలాన్ని బాగా పెంచుకుంది. డబుల్ ఇంజన్ సర్కార్ అన్న ప్రచారం ఈసారి ఢిల్లీ వీధులలో మారు మోగుతోంది. దాంతో గతం కంటే బీజేపీకి ఎక్కువ ఆదరణ దక్కుతోంది. అయితే అది అధికారం దక్కించుకేటంతగా ఉంటుందా అన్నది చర్చగా ఉంది.

ఇక ఆప్ గత పన్నెండేళ్ళుగా నాన్ స్టాప్ గా అధికారంలో ఉంది. ఆ పార్టీ విషయంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారు అని అంటున్నారు ఈసారి ఆప్ కి బదులుగా బీజేపీని ఎన్నుకోవాలని భావిస్తున్న వర్గాలు పెరిగాయని చెబుతున్నారు. కేజ్రీవాల్ క్రేజ్ కూడా గతంతో పోలిస్తే తగ్గుతోంది.ఆప్ లో కూడా వర్గ పోరు అధికార పార్టీలో ఉండాల్సిన జాడ్యాలు అన్నీ కూడా కలగలిసి చీపురు పార్టీకి కొత్త భారాన్ని కలిగిస్తున్నాయని అంటున్నారు. అయితే గతంలో దక్కిన 60కి పైగా సీట్లు ఈసారి దక్కకపోయినా సగానికి సగం అయినా ఆప్ కి వస్తాయన్న విశ్లేషణలు ఉన్నాయి.అదే కనుక జరిగితే మాత్రం ఢిల్లీలో మ్యాజిక్ ఫిగర్ అయిన 36 సీట్లు ఏ పార్టీకి దక్కే సూచనలు ఉండవని అంటున్నారు. అపుడు హంగ్ రావచ్చు అని చెబుతున్నారు. కొన్ని సర్వేలు కూడా ఇదే విషయం చెబుతున్నాయి. అయితే ఆప్ కి ఏ ముప్పయి సీట్లో దక్కి కాంగ్రెస్ కి ఆరేడు సీట్లు దక్కినా ఆప్ కాంగ్రెస్ కలసి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేయవచ్చు అని అంటున్నారు.అదే సమయంలో బీజేపీకి మాత్రం హంగ్ వస్తే ఆ చాన్స్ అసలు ఉండదని అంటున్నారు. బీజేపీ కచ్చితంగా 36 సీట్లకు పైగా తెచ్చుకుంటేనే అధికార పీఠం ఎక్కగలదు. మరి కాంగ్రెస్ ఇక్కడ రాజకీయం మార్చడానికి తగిన భూమికను పోషిస్తోంది. కాంగ్రెస్ తాను బలపడి కొన్ని సీట్లు సాధిస్తే అది ఆప్ కి సహాయంగా ఎన్నికల తరువాత మారవచ్చు. అలా కాకుండా తాను గెలవకుండా ఓట్లు భారీగా చీలిస్తే మాత్రం అది బీజేపీకి ప్లస్ అవుతుంది. అపుడు ఆప్ అధికారానికి దూరం అవుతుంది అని అంటున్నారు. ఈ విధంగా ఢిల్లీ రాజకీయ సమీకరణలు ఉన్న నేపథ్యంలో హంగ్ వస్తే ఎవరు ఖంగు తింటారో అన్నది చర్చగా ఉంది.

# దిల్లీలో ఘనంగా గణతంత్ర వేడుకలు..

దిల్లీ: గణతంత్ర వేడుకల సందర్భంగా దిల్లీలోని కర్తవ్యపథ్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించారు. సైనిక బలగాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. త్రివిధ దళాలు సంయుక్తంగా ఒక శకటాన్ని తీసుకురావడం ఈసారి ప్రత్యేకత. వేడుకల్లో ప్రధాని నరేంద్ర మోదీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, కేంద్ర మంత్రులు తదితరులు పాల్గొన్నారు

'స్వర్ణిమ్ భారత్, విరాసత్ ఔర్ వికాస్' అనే ఇతివృత్తంతో ఈసారి కవాతులో పాల్గొనే శకటాలకు రూపకల్పన చేశారు. బ్రహ్మోస్, ఆకాశ్ క్షిపణులు, పినాక మల్టీబ్యారెల్ రాకెట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కర్తవ్య పథ్‌పై హెలికాప్టర్లు పూల వర్షం కురిపించాయి. రాష్ట్రపతి భవన్ నుంచి ఎర్రకోట వరకు 9 కిలోమీటర్ల మేర రిపబ్లిక్ డే పరేడ్ ఏర్పాటు చేశారు. రాష్ట్రాలు, యూటీలు, కేంద్ర శాఖలకు చెందిన 31 శకటాలను ప్రదర్శిస్తున్నారు.

**గణతంత్ర వేడుకలు.. ఆకర్షించిన ప్రధాని తలపాగా..**

దిల్లీ: దేశ ప్రజలు 76వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. దేశ రాజధాని దిల్లీలోని కర్తవ్యపథ్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ధరించిన తలపాగా ) అందరి దృష్టిని ఆకర్షించింది. ఎరుపు, పసుపు కలగలిసిన వర్ణంతో ప్రత్యేకంగా ఉంది. రాజస్థాన్ సంస్కృతికి ప్రతీకగా ఆయన 'సఫా'ను ధరించారు. ఏటా స్వాతంత్ర్య, గణతంత్ర వేడుకలకు ప్రధాని మోదీ విభిన్నమైన తలపాగాలు ధరించి హాజరవుతారు. దేశంలోని వివిధ ప్రాంతాల సంస్కృతిని ప్రతిబింబించేలా ఆయన జాగ్రత్త తీసుకొంటారు. 2024 గణతంత్ర వేడుకల్లో కుంకుమ, గులాబీ, తెలుపు, పసుపు రంగులతో కూడినది మోదీ ధరించారు. ఇది గుజరాత్ సంస్కృతికి అద్దంపట్టింది.

2023లో మహారాష్ట్రకు చెందిన 'ఫేటా'.. 2022లో రిపబ్లిక్‌డే వేడుకల్లో ఉత్తరాఖండ్‌కు చెందిన టోపీని ధరించారు. 2021లో గుజరాత్‌లోని జామ్‌నగర్

సంస్కృతిని ప్రతిబింబించే 'హలారీ పగ్డీ' ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఇది సాంస్కృతిక వారసత్వ ప్రాముఖ్యాన్ని మాత్రమే కాకుండా.. ప్రాంతీయ హస్తకళల నైపుణ్యాన్ని కూడా తెలియజేస్తుంది. 2020లో గణతంత్ర వేడుకల్లో కుంకుమ రంగులోని 'బంధేజ్' తలపాగాను ధరించారు. ఇది రాజస్థాన్, గుజరాత్ ప్రాంతాల సంస్కృతిని ప్రతిబింబించింది.

# రిపబ్లిక్ డే పరేడ్ లో ఏపీ శకటం కాన్సెప్ట్ ఇదే!

- మొదటి పేజీ తరువాయి

ఈ లక్క బొమ్మలు సృజనాత్మకతకు మారుపేరులా నిలుస్తాయి. ప్రధాని నరేంద్ర మోదీ కూడా వివిధ సందర్భాల్లో ఏటికొప్పాక బొమ్మల విశిష్టతను కొనియాడారు. దేశ విదేశాల్లో ఎంతో ఖ్యాతి పొందిన ఈ బొమ్మలే కాన్సెప్ట్ గా నేడు ఏపీ శకటం రిపబ్లిక్ డే వేడుకల్లో అందరి దృష్టిని ఆకర్షించింది. ఏపీ శకటం ముందు భాగంలో వినాయకుడి బొమ్మ, వెనుకభాగంలో వెంకటేశ్వరస్వామి బొమ్మలు ఏర్పాటు చేశారు. బొమ్మలు బొమ్మలు... ఏటికొప్పాక బొమ్మలు అంటూ

సాగే గీతానికి కొందరు కళాకారులు నర్తిస్తుండగా, ఏపీ శకటం ముందుకు సాగిపోయింది.

## ఘోర రోడ్డు ప్రమాదం... అదుపుతప్పి ఆటోలపై పడిన కంటైనర్.. ఏడుగురు మృతి

- మొదటి పేజీ తరువాయి

ఆస్పత్రికి తీసుకెళ్తుండగా మృతి చెందారు. మరి కొంత మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఘటనా స్థలానికి వచ్చిన అధికారులు,పోలీసులు క్షతగాత్రులను సమీప ఆస్పత్రికి తరలించారు. ఇంకా మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని సమాచారం అందుతోంది. లారీ ఖమ్మం నుంచి వరంగల్ వెళ్తోంది..ఆటో కూడా వరంగల్ వెళ్తుండగా మామునూరు బెటాలియన్ సమీపంలో ఈ ఘటన జరిగింది. ప్రమాదం జరిగిన సమయంలో లారీ డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నట్టు తెలుస్తోంది. లారీ డ్రైవర్ ను పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ ప్రమాదంతో వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై రోడ్డుకిరువైపులా కిలోమీటర్ మేర ట్రాఫిక్ జామ్

అయ్యింది. రోడ్డుపై పడ్డ రైలు పట్టాలను పోలీసులు తొలగిస్తున్నారు. మృతులంతా కూలి పనులు చేసుకునే వాళ్లుగా పోలీసులు చెబుతున్నారు. కొన్ని మృతదేహాలను గుర్తుపట్టడం కష్టంగా మారింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.

## నాకు 'పద్మభూషణ్' ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు

- మొదటి పేజీ తరువాయి

వారందరికీ ధన్యవాదాలు తెలుపుకుం టున్నానని వివరించారు. ఈ సుదీర్ఘ ప్రయాణంలో పాలుపంచుకున్న సహచర నటీనటులు, టెక్నీషియన్లు, ప్రొడ్యూసర్లు, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు, కుటుంబసభ్యులు, యావత్ సినీ రంగానికి మొత్తం కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని వెల్లడించారు.

ముఖ్యంగా, ఈ సందర్భంగా అభిమానులకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని పేర్కొన్నారు. నా వెన్నంటే ఉండి, అనుక్షణం ప్రోత్సహిస్తున్న

అభిమానులకు, నాపై అమితమైన ఆదరాభిమానాలు ప్రదర్శిస్తున్న ప్రేక్షకులకు ఎప్పటికీ రుణపడి ఉంటాను అని బాలకృష్ణ తెలిపారు. ఇక, ఇతర పద్మ అవార్డు గ్రహీతలందరికీ అభినందనలు తెలియజేస్తున్నానని వెల్లడించారు.

## పేదలకు గృహనిర్మాణ శాఖ మంత్రి గుడ్ న్యూస్

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్‌లో పేద ప్రజలకు గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్ధసారథి గుడ్ న్యూస్ చెప్పారు. త్వరలో రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల చొప్పున స్థలాలు అందజేస్తామని తెలిపారు. నిన్న ఆయన విజయవాడలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో 1.14 లక్షల గృహ నిర్మాణాలు పూర్తి అయ్యాయని చెప్పారు. ఫిబ్రవరి 1న పశ్చిమ గోదావరి జిల్లా తణుకు నియోజకవర్గం తేతలిలో జరిగే కార్యక్రమంలో సీఎం చంద్రబాబు లబ్దిదారుల చేతికి ఇంటి తాళాలు అందిస్తారని చెప్పారు. అదే రోజు రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలోనూ ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఇళ్లకు ప్రాధాన్యత ఇచ్చి పూర్తి చేయడం జరిగిందన్నారు. పీఎంఏవై కింద ఈ ఏడాది డిసెంబర్ నాటికి రాష్ట్రంలో ఏడు లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు తెలిపారు.

## ఏటికొప్పాక బొమ్మలతో ఏపీ శకటం... కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం

- మొదటి పేజీ తరువాయి

కల్పించాలని, కళాకారుల నైపుణ్యం ప్రపంచానికి చాటిచెప్పాలనే ఉద్దేశంతో సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు. "రాష్ట్రంలో ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి... రాష్ట్రానికి వచ్చే అతిథులకు ఇచ్చే జ్ఞాపికలలో ఏటికొప్పాక బొమ్మలను భాగం చేయడం జరిగింది. గతంలో ఈ బొమ్మల తయారీ కళలో నైపుణ్యం చాటినందుకు ఇద్దరు కళాకారులు రాష్ట్రపతి అవార్డు అందుకున్నారు. ఇవాళ ఏటికొప్పాక బొమ్మలతో కూడిన శకటాన్ని రిపబ్లిక్ డే పరేడ్ లో ప్రదర్శించిడం కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం" అని పవన్ కల్యాణ్ వివరించారు.

## రాజ్ భవన్ లో ఎట్ హెూం... హాజరైన చంద్రబాబు, పవన్, లోకేశ్...

- మొదటి పేజీ తరువాయి

నారా భువనేశ్వరితో కలిసి ఈ కార్యక్రమానికి విచ్చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, నారాయణ, కొలుసు పార్థసారథి, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్, సవిత, అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఎమ్మెల్యేలు, ఏపీ హైకోర్టు సీజే, జడ్జిలు, సీఎస్, డీజీపీ, పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు హాజరయ్యారు. ఎట్ హెూం సందర్భంగా గవర్నర్... అతిథులకు అల్పాహార విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ఆద్యంతం ఉల్లాసభరితంగా సాగింది.

## : సీఎం చంద్రబాబు వినూత్న ప్రెస్ మీట్.. ఏఐతో లైవ్ కవరేజీ

### టెక్నాలజీ వాడకంలో సీఎం చంద్రబాబు ఎల్లప్పుడూ ముందంజలోనే

### ఉండవల్లి నివాసంలో ఏఐ కెమెరాలతో ఏర్పాట్లు

### సొంత ఖర్చుతో ఏర్పాట్లు చేయించిన మంత్రి నారా లోకేశ్




అత్యాధునిక సాంకేతికత వినియోగంలో ఎల్లప్పుడూ ముందుండే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తాజాగా మరో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. తొలిసారి కెమెరామెన్లు, వీడియోగ్రాఫర్లు లేకుండానే ఏఐ వ్యవస్థతో ప్రెస్ మీట్ నిర్వహించారు. కృత్రిమ మేధ సాయంతో ప్రెస్ మీట్ ను లైవ్ కవరేజీ అందించారు. దీనికోసం ఉండవల్లిలోని తన నివాసంలో ఏఐ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం కావడంతో ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసే అవకాశం ఉన్నప్పటికీ మంత్రి నారా లోకేశ్ అంగీకరించలేదు. సొంత నిధులు వెచ్చించి లోకేశ్ స్వయంగా ఈ ఏర్పాట్లు చేయించారు. సమావేశ మందిరంలో నాలుగు కెమెరాలతో మల్టీవీడియో కెమెరా వ్యవస్థను ఏర్పాటు చేశారు. హాల్ లోకి ఎంటరైన సీఎం చంద్రబాబు.. ఇందులోని ఓ కెమెరాకు సూచనలు ఇవ్వడంతో లైవ్ ప్రారంభమైంది. చంద్రబాబు దావోస్ పర్యటన విశేషాలు చెబుతుండగా.. సీఎంను కేంద్రంగా చేసుకుని, ఆయన సెంటర్ ఫ్రేమ్ లో ఉండేలా సర్దుబాట్లు చేసుకుంటూ ఏఐ వ్యవస్థ వీడియో ఔట్‌పుట్ ఇచ్చింది. కాగా, ప్రెస్ మీట్ లైవ్ కవరేజీకి దాదాపు 8 మంది కెమెరామన్లు, సిబ్బంది అవసరం.. అయితే, ఏఐ వ్యవస్థ ద్వారా ఒక్కరితోనే ఈ పనంతా చక్కబెట్టవచ్చు. దీంతో ప్రెస్ మీట్ జరుగుతున్న హాల్ లో వీడియోగ్రాఫర్ల హడావుడి, అనవసర గందరగోళం తప్పుతుంది.

## ప్రధాని మోదీకి కూడా మన శకటం నచ్చింది: సీఎం చంద్రబాబు

### ఢిల్లీలో వేడుకగా రిపబ్లిక్ డే

### ఏపీ నుంచి ఏటికొప్పాక బొమ్మలతో కూడిన శకటం ప్రదర్శన

### మోదీ సహా ప్రముఖులందరూ మన శకటం పట్ల ఆసక్తిచూపారన్న చంద్రబాబు



దేశ రాజధాని ఢిల్లీలో నేటి రిపబ్లిక్ డే వేడుకల్లో అందమైన ఏటికొప్పాక బొమ్మలతో కూడిన ఏపీ శకటం అందరినీ ఆకట్టుకుందని ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీకి కూడా మన శకటం నచ్చిందని అన్నారు. ఇతర ప్రముఖులు కూడా ఏపీ శకటం పట్ల ఆసక్తి ప్రదర్శించారని తెలిపారు. ఏటికొప్పాక బొమ్మలు కళాకారుల సృజనాత్మకతకు మారుపేరు అని చంద్రబాబు అభివర్ణించారు. ఏపీ శకటం రూపకల్పనలో భాగస్వాములైన ప్రతి ఒక్కరినీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని పేర్కొన్నారు.

## చిన్నగంజాం ఉత్తమ తహశీల్దార్‌గా ప్రభాకర్ రావు

**వేటపాలెం, పెన్ పవర్, జనవరి 26**

76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సందర్భంగా..బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి ఉత్తమ సేవలందించిన ప్రభుత్వ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా చిన్నగంజాం మండల తహశీల్దార్ ప్రభాకర్ రావుకు కలెక్టర్ వెంకట మురళి చేతుల మీదగా ఉత్తమ తహశీల్దార్ ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక రెవిన్యూ సిబ్బంది ప్రభాకర్ రావుకు అభినందనలు తెలిపారు.



పెన్ పవర్
గుంటూరు | బాపట్ల | పల్నాడు

## చీరాల సబ్ డివిజనల్ పోలీస్ అధికారికి ఉత్తమ



**అవార్డు చీరాల, పెన్ పవర్, జనవరి 26**

చీరాల సబ్ డివిజనల్ పోలీస్ అధికారిగా పనిచేస్తున్న మహమ్మద్ మెయిన్ ఉత్తమ అవార్డుకు ఎంపికయ్యారు.బాపట్లలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ వెంకట మురళి,ఎస్పీ తుషార్ డూడీ సమక్షంలో ప్రశంసా పత్రం అందుకున్నారు.దీంతో ఆయనకు సబ్ డివిజన్ పోలీసు అధికారులు,సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## జాతీయ జెండాకు వందనం చేసిన తహశీల్దార్



**వేటపాలెం,పెన్ పవర్,జనవరి 26**

వేటపాలెం మండలం రెవెన్యూ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని తహశీల్దార్ పి.పార్వతి జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం చేశారు. ఈ కార్యక్రమంలో డిటి శ్రీకాంత్ కార్యాలయ సిబ్బంది,వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు ,వీఆర్ఎల ,రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## పాపాయిపాలెం వీఆర్వోకి ఉత్తమ అవార్డు

**వేటపాలెం, పెన్ పవర్, జనవరి 26**

బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేటపాలెం మండలం పాపాయిపాలెంకు చెందిన వీఆర్వో ఓనం సుబ్బారావు బెస్ట్ వి ఆర్ ఓ అవార్డును కలెక్టర్ జే వెంకట మురళి చేతుల మీదుగా అందుకున్నారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



# దేశ ప్రజాస్వామానికి ప్రతీక రాజ్యాంగం















**చీరాల, జనవరి 26 (పెన్ పవర్):**

దేశ ప్రజాస్వామానికి ప్రతీక రాజ్యాంగమని, మన భారత దేశానికి ప్రజాస్వామ్యాన్ని, స్వేచ్ఛను, సమానత్వాన్ని కలిగించి, ప్రతి పౌరుడికి హక్కులను ప్రసాదించిన గొప్ప రాజ్యాంగం అమలులోకి వచ్చిన విశిష్టమైన రోజును గణతంత్ర దినోత్సవంగా ఘనంగా జరుపుకుంటామని చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య తెలిపారు. ముందుగా చీరాల క్యాంపు కార్యాలయం నందు ఆదివారం దివ్యాంగులకు ఎలక్ట్రికల్ ట్రై సైకిల్స్‌ను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. చీరాల మున్సిపల్ ఆఫీస్ నందు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి ప్రజాస్వామ్యానికి పునాది పడిన ఈ రోజున అందరికీ మనస్ఫూర్తిగా గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. నేడు మనకు స్వేచ్ఛ, హక్కులు, న్యాయం అందించిన మహనీయులను స్మరించుకునే రోజని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తో పాటు ఆ రాజ్యాంగాన్ని రూపొందించిన ప్రతి ఒక్క మహనీయుడికి ఘన నివాళులు అర్పిద్దామన్నారు. మన రాజ్యాంగం ప్రజలకు హక్కులను మాత్రమే కాక, విధులను కూడా గుర్తు చేసింది. సామరస్యం, సమానత్వం, స్వేచ్ఛ అనే విలువలను మనం ప్రస్తుత తరానికి అందించాల్సిన బాధ్యత మనదేనని, ఈ గణతంత్ర దినోత్సవం ప్రతి భారతీయుడి హృదయాల్లో దేశభక్తి, ఐక్యత, మరియు అభివృద్ధి పట్ల తపన కలిగించాలని ఆకాంక్షిస్తున్నాను,అందరం కలిసి కృషి చేస్తే భారతదేశం మరింత బలమైనదిగా మారడం ఖాయమని, ఈ పండుగ రోజున ప్రతి భారతీయుడి కంటి ముందు ఒకే ఒక ఆశయం ఉండాలి,దేశాన్ని గర్వపడేలా చేయడం. మన హక్కులను సద్వినియోగం చేసుకుంటూ, భవిష్యత్ తరాలకు అభివృద్ధి చెందిన భారత దేశాన్ని అందించటంలో మన వంతు కృషి చేద్దాం. అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రషీద్, మున్సిపల్ చైర్ పర్సన్ జంజనం శ్రీనివాసరావు, మున్సిపల్ సిబ్బంది, తెలుగుదేశం, జనసేన, బిజెపి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య పాల్గొన్నారు. పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు జన్మదిన వేడుకల్లో మంత్రులు గొట్టిపాటి రవి కుమార్, శ్రీ డోలా బాలవీరంజనేయ స్వామి, సత్య ప్రసాద్, ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే కొండయ్య పాల్గొని ఏలూరికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ పట్ల హర్షం



**చీరాల, జనవరి 26 (పెన్ పవర్)**

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మ అవార్డులలో ప్రజా వ్యవహారాలలో భాగంగా ఎన్నో సామాజిక ఉద్యమాలకు ఆధ్యుడు, ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగకి పద్మశ్రీ అవార్డు ప్రకటన పట్ల కారంచేడు పోరాట బాధిత గ్రామం, ఎమ్మార్పీఎస్ ఉద్యమం పురుడు పోసుకున్న గ్రామమైన మండలంలోని విజయనగర్ కాలనీ గ్రామంలో గ్రామస్తులు ఎంఆర్‌పీఎస్, ఎంఎస్పీ, మాదిగ ఉద్యోగులు శనివారం రాత్రి బాణసంచా, టపాసులు కాలుస్తూ కేకు కటింగ్ చేసి మంద కృష్ణకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెస్పీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు బుడంగుంట్ల లక్ష్మి నరసయ్య మాదిగ మాట్లాడుతూ 40 ఏళ్ల ప్రజా జీవితంలో, 30 ఏళ్ళ సామాజిక ఉద్యమం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ద్వారా మాదిగ జాతికి ఆత్మగౌరవం నేర్పిన నేతగా, ఆరోగ్యశ్రీ పథకం సృష్టికర్తగా, వికలాంగుల పెన్షన్ల ప్రదాతగా, వృద్ధులు, వితంతువులకు పెన్షన్లు పెంపుకై, తెలంగాణ అమరుల కుటుంబాల భరోసాగా, తెల్ల రేషన్ కార్డుదారులకు రేషన్ బియ్యం పెంపుకై మంద కృష్ణ మాదిగ ఎన్నో ఉద్యమాలు చేయడం జరిగిందని, ప్రజా సేవకు పద్మశ్రీ ప్రకటించడం గొప్ప విషయమని కొనియాడారు. ఎంఆర్‌పీఎస్ బాపట్ల జిల్లా అధ్యక్షుడు దుడ్డు వందనం మాదిగ మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డుకు ఎంపికైన మంద కృష్ణ మాదిగ ముప్పై ఏళ్లుగా సామాజిక, మానవీయ ఉద్యమాలతో తెలుగు నేలను పునీతం చేసి కోట్లాది మంది దళిత, పీడిత, తాడిత, పేద ప్రజల పక్షాన ఎన్నో ప్రజా ఉద్యమాలు నిర్మించడం జరిగిందని, నమ్మిన సిద్ధాంతం కోసం వెన్ను చూపక, అలుపెరగక ఎన్నో అవాంతరాలను, అటుపోట్లని ఎదుర్కొని ఎస్సీ షెడ్యూల్డ్ కులాల్లో ఉండబడిన 59 ఉప కులాలకు న్యాయం జరిగే విధంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధించి, పదవులు లేకుండా ప్రజలకు సేవ చేసిన త్యాగమూర్తి మంద కృష్ణ మాదిగని, అలాంటి మహనీయునికి పద్మశ్రీ అవార్డు నిజంగా ఆనందదాయకమని అన్నారు. ఈంఈఎఫ్ నాయకులు దుడ్డు వెంకటేశ్వర్లు, కొమ్మూరు లైమన్ , తేళ్ల రవి మాట్లాడుతూ ముప్పై ఏళ్ల ఉద్యమ కాలంలో కుల, మతాలకు అతీతంగా ప్రజలందరికీ నిస్వార్థంగా సేవ చేసిన మంద కృష్ణ మాదిగని గుర్తించి పద్మశ్రీ అవార్డు ప్రకటించడం మాదిగలకు, అణగారిన వర్గాల సమాజాన్ని పులకరింపజేసిన ఘట్టమని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు తేళ్ల వంశీ, తేళ్ల అశోక్, తేళ్ల రాంబాబు (టెమ్మీ), తేళ్ళ రాంబాబు, దుడ్డు నాగేశ్వరరావు, గోన వంశీ, చింటూ, దుడ్డు క్రాంతి, ఉసురుపాటి ముసలయ్య, పిల్లి మధు, తేళ్ల మోహన్ బాబు, తేళ్ల కిరణ్, దుడ్డు రవీంద్ర, దుడ్డు యోహాన్, వేణు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఏఎస్సైగా పదోన్నతి పొందిన ప్రసాద్

**వేటపాలెం, జనవరి 26 (పెన్ పవర్):**



వేటపాలెం పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కె. ప్రసాద్ ఏఎస్ఐగా పదోన్నతి పొందారు. ఆదివారం అదే పోలీస్ స్టేషన్లో ఏఎస్సైగా బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రసాద్‌ను ఎస్సై ఎం. వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## అమరవీరుల త్యాగాలను స్మరిద్దాం : ఎస్సై



**వేటపాలెం, పెన్ పవర్, జనవరి 26**

వేటపాలెం పోలీస్ స్టేషన్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎస్సై మీసాల వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఆవిష్కరించి,జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులు త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పేర్కొన్నారు.

## జాతీయ బిసి సంక్షేమ సంఘం అధికార



## ప్రతినిధిని కలిసిన మల్లిఖార్జున్

**త్రిపురాంతకం పెన్ పవర్ జనవరి 26**

త్రిపురాంతకం మండలం జనసేన పార్టీ అధ్యక్షుడు ఆవుల మల్లికార్జున్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ వ్యవహారాల ఇంచార్జ్ కర్రి వేణుమాధవ్ అనంతపురం బీసీ సమావేశానికి వెళ్తూ మార్గ మధ్యలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా భవిష్యత్తులో బీసీ ఉద్యమాలను ముందుకు తీసుకెళదామని రాజ్యాధికారంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలో ఏకమై వచ్చే ఎన్నికల్లో రాజ్యాధికారం సాధిద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ వంశీకృష్ణ,కటిక శీను,ఎన్.ఇషాక్,ఎన్.రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపులి దాడిలో మృతి చెందిన పశు



## వుల కాపరులకు పరిహారం అందజేత

**అర్ధవీడు, పెన్ పవర్, జనవరి 26**

పెద్దపులి దాడిలో మృతి చెందిన పశువుల కాపరులకు పరిహారం అందజేత ఆదివారం డిడిపిటి గిద్దలూరు నిషా కుమారి మేడం మంజూరు చేయబడినటువంటి పెద్దపులి దాడిలో మృతి చెందిన పశువులకు అనగా బాధితులు మడతనపల్లి ఆనందరావు వెలగల పాయ 30వేలు రూపాయలు, రేఖా పాపారాయుడు అచ్చంపేట 45 వేల రూపాయలు, నల్లబోతుల పుల్లయ్య 35వేల రూపాయలు, బత్తిని రమణమ్మ బొల్లుపల్లి 30 వేల రూపాయలు, మొత్తము 1,40,000 నష్టపరిహారాన్ని డిడి ల రూపంలో చెల్లించడం అయినది. అటవీ క్షేత్ర అధికారి మధు ప్రియాంక మరియు ఉప క్షేత్రాధికారి జి రంగారెడ్డి, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు షైక్ అబ్దుల్ గఫార్ మరియు వాసగిరి రాజేష్ ఆధ్వర్యంలో వారికి చెల్లించడమైనది. ఇకపై అడవిలోకి పశువులను తోలకుండా జాగ్రత్త గా చూసుకోవాలని వన్యప్రాణుల రక్షణ మన బాధ్యత అని తెలుపడమైనది..

## ప్రజల హక్కుల కోసమే భారత రాజ్యాంగం

### జై జనం పార్టీ అధ్యక్షులు చప్పిడి రవిశంకర్




**క్రైమ్ రిపోర్టర్. ఒంగోలు.పెన్ పవర్. జనవరి 26**

76వ గణతంత్ర గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జై జనం పార్టీ ఆధ్వర్యంలో నగరంలోని అంబేద్కర్ గ్రంథాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. భారత రాజ్యాంగం ప్రజలందరూ కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించారని అన్నారు. రాజ్యాంగం ఏర్పడి 76 సంవత్సరాలు గడిచిందని ప్రజల హక్కుల కోసం రాజ్యాంగ విలువల కోసం అంబేద్కర్ కృషి చేశారని భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జై జనం పార్టీ నాయకులు కే జయ కుమార్, పి మోహన్, డి శ్రీను, టి సుబ్బారావు, నాగార్జున, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న అర్ధవీడు లైన్ మెన్ శేఖర్






**అర్ధవీడు, పెన్ పవర్ , జనవరి 26**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ అవార్డుల్లో ప్రకాశం జిల్లాలో మార్కాపురం డివిజన్ లో అర్ధవీడు లైన్ మెన్ ఉత్తమ లైన్ మెన్ గా గోన శేఖర్ ఎన్నికయ్యారు. ఆదివారం ఉదయం ఒంగోలు ఎస్ సి కార్యాలయం నందు ఎస్ సి కె వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఉత్తమ సేవా ప్రశంస పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారికి ఉన్నత అధికారులు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలియచేశారు.

# మోడల్ స్కూల్ అభివృద్ధికి కృషి చేస్తా శాసనసభ్యులు - డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి











**కనిగిరి ఆర్సి ఇంచార్జ్ పెన్ పవర్ జనవరి 26**

కనిగిరి మోడల్ స్కూల్ లో ఉన్న సమస్యలను పరిష్కరించి స్కూల్ అభివృద్ధికి కృషి చేస్తానని శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కనిగిరి మోడల్ స్కూల్ నందు రిపబ్లిక్ డే వేడుకలు ప్రిన్సిపల్ డాక్టర్ పద్మావతి తులసి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ మోడల్ స్కూల్ ప్రహరీ నిర్మాణం, సిమెంట్ రోడ్డు ఏర్పాటు, బాయ్స్ హాస్టల్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. అదేవిధంగా స్కూల్ ఆనుకొని ఉన్న తిప్పను తొలగించేందుకు ఎల్ అండ్ టి కంపెనీతో మాట్లాడి పరిష్కరిస్తామని తెలిపారు. విద్యార్థులు అన్ని రంగాలలో ముందుకు నడువాలని, ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని ఆయన అన్నారు. మోడల్ స్కూల్ లో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈసందర్భంగా కీర్తిశేషులు ప్రముఖ సీనియర్ న్యాయవాది కొప్పల్లి సుబ్బరాయుడు కుమారుడు కొప్పల్లి సురేష్ కుమార్ చౌదరి లక్ష రూపాయలతో మోడల్ స్కూల్ ప్రాంగణము నందు మొక్కలు నాటించే కార్యక్రమంలో భాగంగా మొదటి మొక్కను శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నాటారు. ఈకార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ పందిటిమోహన్, వైస్ ప్రిన్సిపల్ రమణయ్య, సిపిఐ నాయకులు యాసిన్, న్యాయవాదులు పిచ్చయ్య, నాగరాజు, మాజీ చైర్మన్ బాల చెన్నయ్య, పిఈటి జాన్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలు నగరపాలక సంస్థ శకటానికి ప్రథమ బహుమతి










**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 26**

ఒంగోలు నగరంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో జరిగిన లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల లో భాగంగా ఒంగోలు నగర పాలక సంస్థ కమిషనర్ డా.కోడూరు వెంకటేశ్వరరావు ప్రకాశం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రంను అందుకున్నారు. ఒంగోలు నగరపాలక సంస్థ లో పనిచేయుచున్న ఏడుగురు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రము లు అందుకున్నారు. 76వగణతంత్ర దినోత్సవం లో భాగంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో నగరపాలక సంస్థ ఏర్పాటుచేసిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ ఒంగోలు శకటమునకు మొదటి బహుమతి లభించింది. ఈ బహుమతిని కలెక్టర్ చేతులమీదుగా నగరపాలక సంస్థ కమిషనర్, డి.ఈ., సానిటరీ సూపర్వైజర్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఈ శకటము ఏర్పాటు చేయుటకు కష్టపడిన ఇంజనీరింగ్ సిబ్బందిని, సానిటరీ సిబ్బందిని కమిషనర్ అభినందించారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న పామూరు లైన్ మెన్ కాలేషా మస్తాన్



**పెన్ పవర్ పామూరు జనవరి 26**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ అవార్డుల్లో ప్రకాశం జిల్లాలో కనిగిరి డివిజన్ లో పామూరు లైన్ మెన్ ఉత్తమ లైన్ మెన్ గా కాలేషా మస్తాన్ ఎన్నికయ్యారు. ఆదివారం ఉదయం ఒంగోలు ఎస్ సి కార్యాలయం నందు ఎస్ సి కె వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఉత్తమ సేవా ప్రశంస పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారికి ఉన్నత అధికారులు, శ్రేయోభిలాషులు, తెలియచేశారు.

## బిఆర్ ఆక్స్ ఫర్డ్ కళాశాలలో లో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





**కనిగిరి ఆర్సీఇంచార్జి పెన్ పవర్ జనవరి 26**

స్థానిక ఎంఎస్ఆర్ రోడ్ లో గల బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ జూనియర్ కళాశాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. బిఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యా సంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన జనవరి 26 వ తేది న గణతంత్ర దినోత్సవం జరుపుకుంటామని, విద్యార్థులు చిన్నప్పటి నుంచే దేశభక్తిని పెంపొందించు కోవాలని అన్నారు . దేశం కోసం అహర్నిశలు కష్టపడి ప్రాణాలు అర్పించిన దేశ నాయకులను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు . భవిష్యత్తులో భావి భారత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో విద్యాసంస్థ ల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు,డైరెక్టర్స్ షేక్.షియాజ్, పి.రాంబాబు జి.బాల భాస్కరరావు, బి.నరేంద్రబాబు,మరియు అధ్యాపకులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# వేడుకలా గణతంత్ర దినోత్సవం







**పొన్నలూరు పెన్ పవర్ జనవరి 26**

మండలంలో వేడుకలా గణతంత్ర దినోత్సవం జరుపుకున్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలీస్ స్టేషన్లో మండల పరిషత్ కార్యాలయంలో తహసీల్దార్ కార్యాలయంలో సచివాలయాలలో గణతంత్ర దినోత్సవం జరుపుకున్నారు. ఎంపీడీఓ సుజాత తహసీల్దార్ పుల్లారావు పాఠశాల ప్రధానోధ్యాయులు బి వెంకట్రావు ఎస్సై కె అనూక్ కస్తూరిభా పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు సుభాషిణి వారి వారి కార్యాలయాలలో జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1947 ఆగస్టు నుండి మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్య ఫలాలు బాపూజీ నాయకత్వంలో అనేక మంది దేశ నాయకులు మరియు ప్రజలు 1857 నుండి బ్రిటీష్ పాలనపై జరిపిన సుదీర్ఘ పోరాటాలు మరియు త్యాగాల ఫలితమే అని అందరికి సమాన హక్కులు అవకాశాలతో తయారుచేసిన మన రాజ్యంగ ప్రతిని 1950 జనవరి 26 న ఆమోదించడం జరిగిందని అన్నారు.ఆ రోజునే మనం రిపబ్లిక్/గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకొంటున్నాము అని తెలిపారు. ఆ మహోద్యమకారులకు నివాళులు అర్పించి, ఎల్లవేళలా మన దేశాన్ని కాపాడుచున్న సైనికులను అభినందిస్తూ, నేడు 75 గణతంత్ర దినోత్సవాన్ని ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని కోరుచూ మీకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## అంబేద్కర్ ఆశయాలకనుగణంగా కూటమి పాలన - డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 26**

రాజ్యాంగ ప్రతి ఫలాలు సమాజంలోని అట్టడుగు వారికీ అందాలన్నదే డా. బి. ఆర్ అంబేద్కర్ ఆశయమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి అన్నారు. ఆదివారం నాడు రిపబ్లిక్ డే సందర్భంగా ప్రకాశం జిల్లా తూర్పు నాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో మంత్రి జాతీయ జెండా ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. డా. బి.ఆర్అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే దేశ ప్రజలకు స్వేచ్ఛ, స్వతంత్రం. రాజ్యాంగ ప్రతి ఫలాలు సమాజంలోని అట్టడుగు వారికీ అందాలన్నదే డా. బి. ఆర్ అంబేద్కర్ ఆశయం అన్నారు. అంబేద్కర్ ఆశయాలకనుగణంగా కూటమి పాలన సాగుతోందని పేర్కొన్నారు. వైసీపీ 5 ఏళ్ల పాలనంతా రాజ్యాంగ ఉల్లంఘన, చట్ట ధిక్కరణతో అంబేద్కర్ ని అవమానించారని అన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, ప్రజల సర్వతోముఖాభివృద్ధికి తమ ప్రభుత్వం పాటుపడుతోందని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి తెలిపారు.

# దైవచింతన, సత్ప్రవర్తనతో స్వర్గ ప్రాప్తి లభిస్తుంది

**కొమరోలు లో నిర్వహించిన ఆధ్యాత్మిక జల్సా కార్యక్రమం -పలు జిల్లాల నుంచి తరలివచ్చిన ముస్లిం మౌలానాలు, భక్తులు.**

**ఆధ్యాత్మిక ఉపన్యాసం చేసిన బెంగుళూరు పీఎం ముసమిల్, వెలుగోడు మౌలానా.**











**కొమరోలు పెన్ పవర్ జనవరి 26**

దైవచింతన సత్ప్రవర్తనతో స్వర్గ ప్రాప్తి లభిస్తుందని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, అనునిత్యం అల్లాను ప్రార్థిస్తూ ఐదు ఇప్పుడు నవాజు చేస్తూ సన్మార్గంలో నడవాలని బెంగుళూరు పీఎం ముజమిల్ ఉద్బోధించారు. కొమరోలు లో ఆదివారం రాష్ట్రస్థాయి ముస్లిం ఆధ్యాత్మిక కార్యక్రమం జల్సా నిర్వహించారు. ఆ కార్యక్రమానికి కొమరోలు మత పెద్ద హమీద్ అధ్యక్షత వహించగా, బెంగుళూరు కు చెందిన పిఎం ముజమ్మిల్ ,వెలుగోడు మౌలానా, కంభం ముక్తిసాహెబ్ ,కడప,పోరుమామిళ్ల, గిద్దలూరు ,కర్నూలు, వెలుగోడు, కంభం ,మార్కాపురం, కడప ప్రకాశం జిల్లా నుంచి తరలివచ్చిన మౌలానాలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా వెలుగోడు మౌలానా మాట్లాడుతూ, ప్రతి ముస్లిం సోదరుడు సోదరీమని ఐదు పూటలా నమాజులు చేయాలని ,తమ సంతానాన్ని కూడా అల్లా చూపిన మార్గంలో నడిపించాలని ఉద్భవించారు. అల్లాను అనునిత్యం ప్రార్థించడం వలన ,అల్లా కృప కు పాత్రులు కాగలరని, దీనితో సత్ప్రవర్తన కలుగుతుందని అన్నారు. నరకం నుంచి కాపాడుకునేందుకు ప్రతి ముస్లిం సోదరుడు సోదరీమణి మంచి అలవాట్లు కలిగి ఉంటూ అల్లా చూపిన బాటలో నడుస్తూ అల్లా కృపకు పాత్రులు కావాలన్నారు. తల్లి పాదాల చెంత స్వర్గం ఉంటుందని ,తండ్రి స్వర్గానికి ప్రధాన ముఖద్వారం లాంటివాడని అందువల్ల తల్లిదండ్రులను పూజించటం, వారి సేవలు చేయటం గొప్ప పుణ్యకార్యమని, అలాంటి వారు అల్లాహ్ కృపకు పాత్రులై స్వర్గానికి వెళ్తారని పేర్కొన్నారు. సమాజంలో మంచి చెడు ఉన్నదని అయితే మంచిని గ్రహిస్తూ చెడుకు దూరంగా ఉండాలన్నారు. మహమ్మద్ ప్రవక్త అనేక కష్టాలను ఎదుర్కొని మహమ్మదీయ మత స్థాపనకు, అభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు .ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్క ముస్లిం సోదరుడు నడుస్తూ మహమ్మదీయ మత అభ్యున్నతికి కృషి చేయాలన్నారు .నరకం భయంకరమైన అగ్నిగుండం లాంటిదని ,ఇంటిలోనే పొయ్యి నుంచి వచ్చే వేడిని భరించలేని మనం నరకం లోని భయంకరమైన అగ్ని గుండాన్ని ఎలా భరించగలమని ఆయన ప్రశ్నించారు. మహమ్మదీయ మతం ఇతర మతాలకు వ్యతిరేకం కాదని, పరమత మతాన్ని అభిమానిస్తూనే మహమ్మదీయ మతాన్ని అభివృద్ధి పథంలో నలపాలని అన్నారు. ముఖ్యంగా తమ చిన్నారులను బాల్యం నుంచి క్రమశిక్షణ, సత్ప్రవర్తన ,దైవచింతన, ఐదు పూటల నమాజు తదితర సద్గుణాలను వారికి అలవాడే విధంగా తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు .పది సంవత్సరాలు నిండిన బాలురు తప్పనిసరిగా నవాజు అలవాటు చేసుకోవాలన్నారు. అలాగే బాలికలు కూడా తమ తల్లి తదితర మహిళల తోపాటు ఐదు పుట్ల నమాజ్ లను అలవాటు చేసుకోవాలన్నారు. తల్లిదండ్రులు తమ చిన్నారులను మదరసాలకు పంపి వారిలో అల్లా పట్ల భయభక్తులు కలిగే విధంగాను క్రమశిక్షణ మంచి అలవాట్లు కలిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. బెంగుళూరు పీఎం ముజామిల్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో గ్రామ గ్రామాన మదరసాలు వెలిశాయని అందువల్ల తీరిక సమయాల్లో విద్యార్థులు మదరసాలకు వెళ్లి ఆధ్యాత్మిక విద్యా బోధనలు పొందాలన్నారు . అందుకు తల్లిదండ్రులు కూడా తమ వంతుగా సహకరించాలని కోరారు. కొమరోలులో రాష్ట్రస్థాయి జల్సా కార్యక్రమాన్ని నిర్వహించి వివిధ జిల్లాల నుంచి భక్తులు తరలివచ్చేందుకు ఏర్పాటు చేసిన జల్సా నిర్వాహకులను ఆయన అభినందించారు. ఆ సందర్భంగా కొమరోలు లోని మదరసాలలో చదువుకుంటున్న చిన్నారులు ఉర్దూ ,ఇంగ్లీషు ,తెలుగు తదితర భాషలలో చేసిన ఆధ్యాత్మిక ఉపన్యాసాలు, పాడిన కసిధాలు, ముఖాముఖి చర్చా కార్యక్రమాలు తదితర కార్యక్రమాలు అలరించాయి. ఆ సందర్భంగా పలువురు మత పెద్దలు చిన్నారులను అభినందిస్తూ వారికి బహుమతులు అందించి ప్రోత్సహించారు .ఆ కార్యక్రమంలో పలు జిల్లాల నుంచి వచ్చిన మౌలానాలు, ముస్లిం సోదరులతో పాటు కొమరోలు మండలానికి చెందిన పేస్ ఇమాములు హమీద్ అహ్మద్ ,షఫీ ఉల్లా ,ఫక్రుద్దీన్, అబూబకర్ తో పాటు వేల సంఖ్యలో ముస్లిం సోదరులు సోదరీమణులు పాల్గొన్నారు . జల్సా కార్యక్రమానికి తరలివచ్చిన భక్తులందరికీ జల్సా కార్యక్రమ నిర్వాహకులు భోజన సదుపాయం కల్పించారు.

## అల్లినగరం హైస్కూల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




**కొమరోలు పెన్ పవర్ జనవరి 26**

భారత 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కొమరోలు మండలంలోని అల్లినగరంలో గల మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూల్లో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆ సందర్భంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం 1950 జనవరి 26వ తేదీన లభించిందని దీనితో భారతదేశం సర్వసత్తాక గణతంత్ర దేశంగా ఆవిర్భవించిందని అన్నారు. ఎందరో త్యాగధనుల ప్రాణ త్యాగాల ఫలితంగా భారతదేశ వారికి స్వాతంత్రం లభించిందని, అలాంటి మహానుభావుల జీవిత చరిత్రను తెలుసుకుంటూ వారి ఆశయాల సాధనకు కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని అన్నారు .విద్యార్థులు కూడా స్వాతంత్ర సమరయోధుల ఆశయ సాధనకు, వారు చూపిన బాటలో నడుస్తూ దేశ ప్రగతి లో భాగస్వాములు కావాలని ఆయన కోరారు .గణతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్వహించిన వివిధ రకాల పోటీలలోని విజేతలకు బహుమతులు అందించి అభినందించారు. పలువురు విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి .గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లాస్థాయిలో ఉత్తమ ఆఫీస్ సబార్డినేటర్గా ఎంపికై జిల్లా కలెక్టర్ తమి అన్సారియా, జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఆ పాఠశాల ఆఫీస్ అబార్డినేటర్ అశ్వినీ దేవి ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు ,విద్యార్థులు అభినందించారు .ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు ఎన్ వి నారాయణ ,కోటేశ్వరరావు, సుజాత ,చంద్రమోహన్, శివరాం, ప్రకాష్ రావు ,గురువయ్య, తదితరులు విద్యార్థిని విద్యార్థులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నందమూరి బాలకృష్ణకు శుభాకాంక్షలు తెలిపిన నేలపాటి బ్రహ్మయ్య

**పొన్నాలూరువుపెన్ పవర్ జనవరి 26**

ప్రముఖ సినీ నటుడు, బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ చైర్మన్, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణకు కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డు ప్రకటించిన సందర్భంగా కొండపి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మీడియా చైర్మన్ నేలపాటి బ్రహ్మయ్య హైదరాబాద్ లో బాలకృష్ణ నివాసంలో ఆయనను కలసి ఘనంగా సన్మానించి, బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నేలపాటి బ్రహ్మయ్య మాట్లాడుతూ తన అభిమాన నటుడు నందమూరి బాలకృష్ణ కు పద్మభూషణ్ అవార్డు రావడం తనకు, బాలయ్య అభిమానులకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. భవిష్యత్తులో నందమూరి బాలకృష్ణ మరెన్నో ఉన్నతమైన పురస్కారాలు అందుకోవాలని నేలపాటి బ్రహ్మయ్య ఆకాంక్షించారు.



## ఉత్తమ అవార్డులు అందుకున్న ఉద్యోగులకు అభినందనలు









**కొమరోలు పెన్ పవర్ జనవరి 26**

రాష్ట్ర, జిల్లా స్థాయి ఉత్తమ అవార్డులు అందుకున్న కొమరోలు మండలంలోని ఉద్యోగులకు పలువురు అభినందనలు తెలుపుతున్నారు. వివిధ శాఖ లలో పని చేస్తూ విశేష సేవలు అందించిన ఉద్యోగులను గుర్తించి వారిని ఉత్తమ సేవా అవార్డులకు ఎంపిక చేశారు.వారిలో కొముదూరు పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న శివరామకృష్ణ,కొమరోలు సచివాలయం 2 లో అసిస్టెంట్ ఇంజనీర్ గా పనిచేస్తున్న వర గురు ప్రసాద్, అల్లినగరం హైస్కూల్లో ఆఫీస్ సబార్డినేటర్గా పనిచేస్తున్న ఎం అశ్వినీ దేవి ,బ్రాహ్మణపల్లి గ్రామ సచివాలయంలో సర్వేయర్ గా పనిచేస్తున్న జమాల్ వలి జిల్లాస్థాయి ఉత్తమ అవార్డులకు ఎంపిక కాగా, పోసుపల్లి లోని 277 పోలీస్ స్టేషన్లో బి ఎల్ ఓ గా పనిచేసిన వి వెంకటేశ్వర్లు రాష్ట్రస్థాయి ఉత్తమ బిఎల్ఓ గా ఎంపికయ్యారు .ఆ మేరకు వి వెంకటేశ్వర్లుకు భారత 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని అమరావతిలో రాష్ట్ర గవర్నర్ నజీర్ అహ్మద్, సీఈవో ఉత్తమ సేవా అందించే అభినందించారు.అలాగే జిల్లా స్థాయిలో ఉత్తమ సేవ పురస్కారాలకు ఎంపికైన కొమరోలు సచివాలయం 2 లో ఇంజనీర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న వర గురు ప్రసాద్ , అల్లినగరం హైస్కూల్లో ఆఫీస్ సవార్డినేటర్గా పనిచేస్తున్న ఎం అశ్వినీ దేవి, బ్రాహ్మణపల్లి గ్రామ సచివాలయంలో విలేజ్ సర్వేయర్ గా పనిచేస్తున్న జమాల్ వలి, కొమరోలు పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న శివరామకృష్ణను గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఒంగోలులో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీం అన్సరియా, జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ తదితర జిల్లా అధికారులు అవార్డులు ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు.రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఉత్తమ సేవ అవార్డులు అందుకున్న ఉద్యోగులను కొమరోలు మండలంలోని వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు ,రాజకీయ నేతలు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, అవార్డు గ్రహీతల కుటుంబ సభ్యులు అభినందించారు.

## భాదితులకు అండగా ఉంటాం -జనసేన పార్టీ నాయకులు

**పొన్నలురు పెన్ పవర్ జనవరి 26**

మండలంలోని పైరెడ్డిపాలేం గ్రామానికి చెందిన కర్ణ ఏడుకొండలురెడ్డి, తేళ్ళ సాంబమ్మ ల ఏడు ఎకరాల కంది పంట తగలబడడంతో వారికి జనసేన పార్టీ అండగా ఉంటుందని నాయకుడు కనపర్తి మనోజ్ కుమార్ అన్నారు. కర్ణ ఏడుకొండలురెడ్డి 7 ఎకరాలు కంది పంటను లింగోరుగుంట గ్రామం సమీపంలో వేశారని , మరో 15 రోజుల్లో కంది పంట కోతకోసే సమయం కూడా దగ్గర పడిందని అయితే రెండు రోజుల క్రితం అనగా శుక్రవారం రోజు ఉదయం సుమారు 10:30 నుండి 11:30 గంటల సమయంలో 2 ఎకరాలు కంది పంట మంటలతో చెలరేగి తగలబడిందని వాపోయారు.. అపాలంలో తేళ్ల సాంబమ్మ నీటి పైపులు కూడా కాలిపోయాయని అంటున్నారు.ఈ నష్టానికి గల కారణం ఇంకా తెలియరాలేదు. బాధితులు జనసేన పార్టీ నాయకులను ఆశ్రయించగా సంఘటన స్థలానికి జనసేన పార్టీ నాయకులు వెళ్లి సంఘటన స్థలాన్ని పరిశీలించి పూర్తి వివరాలు కనుక్కొవడం జరిగింది, బాధితులకు అండగా ఉంటూ నేడు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు కూడా చేయడం జరుగుతుందని అన్నారు.కూటమి ప్రభుత్వం వీరికి అండగా ఉంటుంది అని జనసేన పార్టీ కొండపి నియోజకవర్గం సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పొన్నలూరు మండలం జనసేన పార్టీ నాయకులు యలమందల మాల్యాద్రి, పత్తిపాటి మాధవరావు, కర్ణ తిరుమలరెడ్డి,



గోగన చిన్నబాబు, నల్లపు పెద్ద బ్రహ్మయ్య, బిరుదుల దానయ్య, ఏసుబాబు, దామవరపు శంకర్, మువ్వా చిన్న తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న పాలపర్తి రమణయ్య, అంచురి వెంకటరెడ్డి





**పెన్ పవర్ పామూరు జనవరి 26**

పట్టణంలోని గోపాలపురం గ్రామం లోని ఎస్సీ కాలనీ పాఠశాల నందు ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు. అనంతరం ఆటల పోటీల్లో గెలుపొందిన విజయతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1950 జనవరి 26 న భారతదేశానికి రాసుకున్న రాజ్యాంగం అమలులోకి వచ్చింది. భారతదేశంలోని అన్ని ప్రాంతాల నుంచి గెలుపొందిన రాజనీతివేత్తలు, రాజకీయ నేతలు, వివిధ రంగాల నుంచి నామినేట్ చేసిన నిపుణులు కలిసి భారత రాజ్యాంగాన్ని చర్చలు, నిర్ణయాల ద్వారా రాశారు. 1946 నుంచి 1949 వరకూ ఈ బృందం భారత పార్లమెంటు హాలులో సమావేశమై చర్చలు చేశారు. జనవరి 26ను గణతంత్ర దినోత్సవంగా జరుపుకొన్నారు వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ముసలయ్య , అబ్బా రెడ్డి రాజా ,ఉపాధ్యాయులు , పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన పరిశ్రమల ద్వారానే యువతకు ఉపాధి ఉద్యోగాల భర్తీ కోసం పోరాటాలు ఉధృతం

**దేశ అభివృద్ధిలో యువత భాగస్వామ్యం కల్పించాలి.**

**ఏఐవైఎఫ్ మాజీ జాతీయ కార్యదర్శి ఈశ్వరయ్య.**




**క్రైమ్ రిపోర్టర్. ఒంగోలు. పెన్ పవర్. జనవరి 26.**

దేశవ్యాప్తంగా నిరుద్యోగ సమస్య పరిష్కారం కావాలంటే దేశంలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి ఉద్యోగాలు కల్పించాలని ఏఐవైఎఫ్ మాజీ జాతీయ కార్యదర్శి జి ఈశ్వరయ్య అన్నారు. స్థానిక మల్లయ్య లింగ భవనంలో ఆదివారం అఖిలభారత యువజన సమాఖ్య 16వ జిల్లా మహాసభలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఏఐవైఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి ఆర్ వెంకట్రావు అరుణ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు హామీని అమలు చేయకుండా , విదేశాల దాగివున్న నల్లధనాన్ని తీసుకొస్తానని చెప్పి న హామీలు కాలికి వదిలేసారని అన్నారు. కార్పొరేట్లకు అసహంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం గులాంగులు చేస్తుందని ఆరోపించారు. యువత ఉపాధి చూపించకుండా దేశంలో మత రాజకీయాలను ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు కారణ సామాజిక అంతరాలు ఓటు బ్యాంకు రాజకీయాలు చేయడంలో బిజెపి ప్రభుత్వం సఫలమవుతుందని దీన్ని గమనించాలని కోరారు. ఫిబ్రవరి 6వ తేదీ నుండి శ్రీకాకుళంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఈ మహాసభలలో యువత పాల్గొని నిరుద్యోగ సమస్యపై పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లెనిన్ బాబు, జిల్లా అధ్యక్షులు కరుణానిధి, జిల్లా కార్యదర్శి ప్రభాకర్, ప్రజానాట్యం ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆర్ రామకృష్ణ, శ్రీరామ్ శ్రీనివాసరావు కొత్తకోట వెంకటేశ్వర్లు సుబ్బారావు రామాంజి పవన్ కళ్యాణ్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## వెంగమాంబ అమ్మవారి సన్నిధిలో ఆకుపాటి వెంకటేష్

**పెన్ పవర్ పామూరు జనవరి 26**

నర్రవాడ వెంగమాంబ అమ్మవారి సన్నిధిలో ప్రకాశం జిల్లా ఎంపీటీసీ ల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ మరియు మిత్రబృందం ను అర్చకులు శేష వస్త్రంతో సన్మానించి త్రీర్థ ప్రసాదాలు అందజేసిన ఆలయ సిబ్బంది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బోగ్గవరపు సాయి బ్రహ్మం , గద్దె సునీల్ , సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.



## నందమూరి బాలకృష్ణకు శుభాకాంక్షలు తెలిపిన నేలపాటి బ్రహ్మయ్య చౌదరి



**పొన్నలూరు పెన్ పవర్, జనవరి 26**

ప్రముఖ సినీ నటుడు, బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ చైర్మన్, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణకు కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డు ప్రకటించిన సందర్భంగా కొండపి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మీడియా కమిటి చైర్మన్ నేలపాటి బ్రహ్మయ్య చౌదరి హైదరాబాద్ బాలకృష్ణ నివాసంలో ఆయనను కలసి ఘనంగా సన్మానించి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నేలపాటి బ్రహ్మయ్య చౌదరి మాట్లాడుతూ తన అభిమాన నటుడు నందమూరి బాలకృష్ణ కు పద్మభూషణ్ అవార్డు రావడం తనతోపాటు బాలయ్య అభిమానులకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. భవిష్యత్తులో నందమూరి బాలకృష్ణ మరెన్నో ఉన్నతమైన పురస్కారాలు అందుకోవాలని నేలపాటి బ్రహ్మయ్య చౌదరి ఆకాంక్షించారు. అంతేకాకుండా నందమూరి బాలకృష్ణ కి ప్రకాశం జిల్లాలో దామచర్ల కుటుంబ అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు శుభాకాంక్షలు



**కందుకూరు పెన్ పవర్, జనవరి 26**

భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాప్రకటించిన "పద్మ శ్రీ" అవార్డు కు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాది ఎంపిక అవడంతో పందలపాడు జాషువా కాలనీ లో సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసిన మహాజన సోషలిస్టుపార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు వర్లదేవదాసు మాదిగ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా వర్గీకరణ కోసం పోరాడుతూ సమాజ హితం కోసం అనేక పోరాటాలు చేసి, గుండెజబ్బు పిల్లలకోసం, వికలాంగుల, వృద్ధుల విత%ళి%తువుల పెన్షన్ పెంపు కోసం, దళితుల మీద దాడులు జరుగుతున్న సమయంలో పేదల పక్షాన ఉండి వారికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తున్న సామాజిక ఉద్యమాల పోరాట యోధులు మంద కృష్ణ మాదిగకి పద్మ శ్రీ అవార్డు రావడం అంటే దళిత జాతికి దక్కిన గౌరంగా సమాజం బావిస్తుంది అన్నారు.ఈ అవార్డు ప్రకటించిన భారత ప్రభుత్వ పెద్దలకు, గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ కి కేంద్ర హోం శాఖ మంత్రి అమితాషా కి మంద కృష్ణ మాదిగ కి పద్మ శ్రీ అవార్డు అందుకున్న వెంటనే అన్న కి శుభాకాంక్షలు తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి వివిధ హోదాల్లో ఉండి శు భాకాంక్షలు తెలిపిన రాజకీయ ప్రజా సంఘాల కుల సంఘాల పౌర సమాజానికి అంతటికి మంద కృష్ణ మాదిగ అన్న పక్షాన ఉద్యమ నమస్కారాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం ఇంత ఘనంగా ఏర్పాటు చేసిన పందలపాడు జాషువా కాలనీ పెద్దలకు యువకులకు మహిళలకు పేరుపేరునా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు వర్ల దేవదాసు మాదిగ తెలిపారు.తదనంతరం స్వీట్లు పంచుకొని బాణాసంచాలు పేల్చి శుభాకాంక్షలు తెలియజేశారు.వేల గొంతులు లక్ష డప్పులు కార్యక్రమంలో గ్రామస్తులు విరివిగా పాల్గొనాలని తీర్మానించారు ఈ కార్యక్రమంలో. లింగయ్య, దాసు రమేష్ బద్రి నరేష్ కిషోర్ నవీన్ సామేలు టార్జన్ నాని నరసయ్య తో పాటుగా పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణకి శుభాకాంక్షలు

**బాలకృష్ణ అన్‌స్టాపబుల్ నటనకు పద్మభూషణ్**
**పురస్కారం తెలుగు వారికి గర్వకారణం**
**ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**



**కందుకూరు పెన్ పవర్, జనవరి 26**

నందమూరి నట సింహం, నటనకు, సేవకు, రాజకీయలకు నందమూరి బాలకృష్ణ కి కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారం ప్రకటించడం సర్వత్రా హర్షించదగిన విషయమని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు.నవరత్న నందమూరి తారకరామారావు అసలు, సిసలైన నట వారసుడిగా నందమూరి బాలకృష్ణ నిలవడం గర్వించదగిన విషయం అన్నారు. తండ్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు వారసత్వంగా తెలుగుదేశం పార్టీలో క్రీయశీలకంగా వ్యవహరించి, తండ్రి గెలుపొందిన హిందూపురం నుంచి మూడు సార్లు శాసనసభ్యునిగా ఎన్నికైన బాలకృష్ణ తండ్రికి తగ్గ తనయుడు గా వెలుగుందుతున్నారని కొనియాడారు. సేవే పరమావధిగా క్యాన్సర్ వచ్చే రోగులకు అత్యంత ఆధునిక వైద్యం అందించడానికి బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా ఎన్నో సేవలు అందించడం జరుగుతోందని అన్నారు. వైవిధ్యమైన నటన ద్వారా ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసిన నందమూరి బాలకృష్ణ పద్మభూషణ్ పురస్కారానికి అన్ని విధాలుగా అర్హుడని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా పద్మభూషణ్ పురస్కారం అందుకున్న హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణకి హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు.

# జనహృదయనేత "సాంబన్న"కు జన్మదిన నీరాజనం

**కన్నుల పండుగగా జన్మదినోత్సవ వేడుక**
**అభిమాననేత ఏలూరికి వెల్లువెత్తిన శుభాకాంక్షలు**
**అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ఏలూరి ప్రజాభిమానం**
**వేడుకల్లో పాల్గొన్న మంత్రులు అనగాని గొట్టిపాటి, డోలా, ఎంపీ మాగుంట**
**శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేలు దామచర్ల, అరిమిల్లి, కొండయ్య ,వర్మ, ఉగ్ర, ముత్తముల, వై.పాలెం టిడిపి ఇన్చార్జ్ ఎరిక్షన్ బాబు**
**పోటెత్తిన మెగా ఉచిత వైద్య శిబిరం**
**కంటి వైద్య శిబిరానికి తరలివచ్చిన వృద్ధులు**
**క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ హాజరైన మహిళలు**
**40మంది దివ్యాంగులకు ఎలక్ట్రికల్ మోటార్ సైకిల్స్**
**158మంది వృద్ధులకు వీల్ చైర్స్, చేతి కర్ర, వినికిడి యంత్రాలు, మెడ నడుము పట్టీలు పంపిణీ**
**ఏలూరి యూత్ ఫిట్ నెస్ సెంటర్ ప్రారంభించిన మంత్రులు**
**అమరావతి హాస్పిటల్ సౌజన్యంతో కార్డియాలజీ, ఆర్థోపెడిక్, జనరల్ మెడిసిన్, న్యూరో సేవలు**
**పలువురికి ఉచితంగా మందులు పంపిణీ**
**అవసరమైన వారికి ఉచిత స్కానింగ్ ,రక్త పరీక్షలు**
**తెలుగు యువత ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం**
**పేద మహిళలకు సాంబన్న కుట్టు మిషన్ల పంపిణీ**
**గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ ఆవిష్కరించిన మంత్రి డోలా**
**ఏలూరి యూత్ ఫిట్నెస్ సెంటర్ ను ప్రారంభించిన మంత్రులు అనగాని గొట్టిపాటి డోలా**
**వేలాది మందికి అబ్బురపరిచేలా రుచికరమైన వంటకాలు**
**జాతీయ, తెలుగుదేశం పార్టీ జెండాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఏలూరి**
**బొకేలు పుష్పగుచ్చాలు కేకులు శాలువాలను తీసుకురావద్దని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే ఏలూరి**
**నూతన విధానానికి శ్రీకారం చుట్టిన సాంబన్న**
**ఎమ్మెల్యే ఏలూరి పిలుపుతో పుస్తకాలు మొక్కలు అందజేసిన నాయకులు అధికారులు**
**సోషల్ మీడియాలను శుభాకాంక్షలు వెల్లువ**
























**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 26**

విజనరీ లీడర్ జనహృదయనేత పర్చూరు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు జన్మదినోత్సవ వేడుకలలో ప్రజలు నిరాజనం పలికారు. నియోజకవర్గ వ్యాప్తంగా సాంబన్న జన్మదినోత్సవ వేడుకలు సంబరంలా నిర్వహించారు. ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో జరిగిన వేడుకలకు నియోజకవర్గ వ్యాప్తంగా వేలాది మంది ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావడంతో జన సంద్రాన్ని తలపించింది. అభిమాన నాయకుడికి ప్రజాసేవకుడికి శు భాకాంక్షలు తెలిపేందుకు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ప్రజలు బారులు తీరారు. పర్చూరు నియోజకవర్గ చరిత్రను మార్చిన ఓటమిరుగని నేతను కలిసి శుభాకాంక్షలు తెలిపేందుకు ప్రజలు గంటల తరబడి వేచి చూశారు. పర్చూరు నియోజకవర్గ ప్రజలు చూపుతున్న ప్రేమాభిమానాలకు ఎమ్మెల్యే సాంబన్న తబ్బిబ్బుయ్యారు. ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయం వేదికగా వినూత్న తరహాలో పుష్పగుచ్చాలు, బొకేలు, కేకులు శాలువాలు, పూలమాలను తిరస్కరించిన ఎమ్మెల్యే ఏలూరికి నాయకులు కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అభిమానులు పూల మొక్కలు పుస్తకాలు పెన్నులు అభిమాన నాయకుడు ఎమ్మెల్యే ఏలూరి చిత్రపటాలను అందజేశారు. తమ అభిమాన నేత ఎమ్మెల్యే ఏలూరి పిలుపుతో కేకులు శాలువాలు దండలకు స్వస్తి చెప్పి సరికొత్త నిర్ణయాన్ని శిరసా వహించారు. ఎమ్మెల్యే ఏలూరి జన్మదిన వేడుకలకు మంత్రులు అనగాని సత్య ప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, మద్దులూరి మాలకొండయ్య, వేగేశన నరేంద్ర వర్మ, అరిమిల్లి రాధాకృష్ణ, ముత్తములో అశోక్ రెడ్డి, ఉగ్ర నరసింహారెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ ఎరిక్షన్ బాబు లు వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. తొలుత ఎమ్మెల్యే ఏలూరి ఇసుక దర్శి లోని లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం క్యాంప్ కార్యాలయంలోనే గోమాతలకు పూజలు నిర్వహించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అక్కడ నుంచి క్యాంపు కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి మంత్రులు అనగాని, గొట్టిపాటి రవికుమార్ , డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ,పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు.

మంత్రుల ప్రశంసలు. ...

ఎమ్మెల్యే ఏలూరి జన్మదినోత్సవ వేడుకలలో పలు ప్రజాసేవ కార్యక్రమాలు నిర్వహించడంతో ఎమ్మెల్యే ఏలూరికి మంత్రులు ప్రశంసలు జలు కురిపించారు. వినూత్న రీతిలో జన్మదినోత్సవ వేడుకలు నిర్వహించి ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను రూపకల్పన చేసి నూతన పందాలో సంబరం నిర్వహించడం పట్ల అభినందనలు వెల్లువెత్తాయి.

**ఉచిత వైద్య శిబిరం... :** ఎమ్మెల్యే ఏలూరి పుట్టినరోజు వేడుకల సందర్భంగా గుంటూరు అమరావతి హాస్పిటల్ సౌజన్యంతో భారీ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రముఖ వైద్యులతో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేపట్టారు. ప్రధానంగా కార్డియాలజీ, న్యూరాలజీ , గ్యాస్ట్రోఎంటరాలజీ, జనరల్ మెడిసిన్, ఆర్థో, యూరాలజీ, రేడియాలజీ, వైద్య పరీక్షలు నిర్వహించారు. వీటితోపాటు ఎకో ,స్కానింగ్ పరీక్షలతోపాటు అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో 953 మంది హాజరయ్యారు. ప్రతి ఒక్కరికి విద్య పరీక్షలు నిర్వహించారు. హెల్త్ కేర్ గ్లోబల్ (హెచ్ సి జి) విజయవాడ ఆస్పత్రి సహకారంతో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పరీక్షలు చేసేలా పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటున్నారు.

**ఉచిత మెగా కంటి వైద్య శిబిరం.... :** ఎమ్మెల్యే ఏలూరి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నోవా అగ్రిటెక్, శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఏలూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ క్యాంపులో 1148 మంది హాజరు కాగా వారిలో 216 మందికి శస్త్ర చికిత్సకు వైద్యులు సిఫార్సు చేశారు.

**దివ్యాంగులకు ఎలక్ట్రికల్ ట్రై సైకిల్ పంపిణీ... :** ఎమ్మెల్యే ఏలూరి సహకారంతో నియోజకవర్గ వ్యాప్తంగా 40 మంది దివ్యాంగులకు ఎలక్ట్రికల్ మూడు చక్రాల సైకిలను మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, డోలా బాల వీరాంజనేయ స్వామి చేతుల మీదుగా అందజేశారు. పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సైకిల్స్ అందించాలని చర్యలు చేపట్టిన ఎమ్మెల్యే ఏలూరిని మంత్రులు అభినందించారు. నియోజకవర్గ వ్యాప్తంగా 158 అర్హులకు వీల్ చైర్స్, వినికిడి యంత్రాలు, చేతి కర్రలు, మెడ పట్టీలు, నడుము పట్టీలు, అందజేశారు. తెలుగు యువత ఏలూరి క్యాంపు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరానికి 210 మంది రక్తదానం చేశారు

**గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ ను ఆవిష్కరించిన మంత్రి డోలా... :** నిరుద్యోగ యువతకు శిక్షణ ఉపాధి ఉద్యోగం కల్పించాలని లక్ష్యంతో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నూతనంగా ఏర్పాటుచేసిన గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ ను మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి ఆవిష్కరించారు. ప్రజలకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఫౌండేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.అలాగే నిరుద్యోగ యువతకు కంప్యూటర్ స్కిల్స్ నేర్పించేందుకు గ్రీన్స్ స్పార్క్ ఫౌండేషన్ ఎలమంచిలి ఫౌండేషన్, రోటరీ క్లబ్, ఏలూరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫౌండేషన్ను ఎమ్మెల్యే ఏలూరి ప్రారంభించారు. ఈ సందర్భంగా డ్వాక్రా మహిళలకు సుమారు 25 కోట్ల రుణాలను మంత్రుల చేతుల మీదుగా అందజేశారు. పేద మహిళలకు సాంబన్న కుట్టు మిషన్ల ను అందజేశారు.


**ఏలూరి యూత్ ఫిట్నెస్ సెంటర్ ... :** పర్చూరు నియోజకవర్గ గ్రామీణ యువకులను శారీరకంగా మానసికంగా దృఢంగా ఉంచాలని లక్ష్యంతో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఏలూరి యూత్ ఫిట్నెస్ సెంటర్ ను మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనగాని ప్రసాద్, డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి లు ప్రారంభించారు. అలాగే క్యాంప్ కార్యాలయంలో ఓపెన్ అవుట్డోర్ జిమ్ ను మంత్రులు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సుమారు 20వేల మందికి పసందైన వంటకాలతో భోజనాలను ఏర్పాటు చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా వేలాదిమంది నాయకులు కార్యకర్తలు అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే ఏలూరికి శుభాకాంక్షలు తెలిపారు. అభిమాన నాయకుడు జన్మదినోత్సవ వేడుకలను ఒక సంబరంలా నిర్వహించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

**సోషల్ మీడియాలో శుభాకాంక్షలు...**

ఎమ్మెల్యే ఏలూరి జన్మదిన పురస్కరించుకొని పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు నాయకులు కార్యకర్తలు ప్రజా సేవకుడు విజినరీ లీడర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే ఏలూరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## ఎలా స్పందించాలో అర్థం కాలేదా? విజయసాయి రాజీనామాపై డైలమాలో వైసీపీ



"మేమే మీ నిర్ణయాన్ని ఆమోదించనప్పటికీ, ఇప్పటికీ మిమ్మలను గౌరవిస్తాం. మా పార్టీ ఆవిర్భావం నుంచి మీరు మా పార్టీకి బలమైన మూల స్తంభాల్లో ఒకరు. కష్ట సమయాల్లోనూ.. విజయాల్లో.. రెండింటిలోనూ మాతో నిలబడి ఉన్నారు. రాజకీయాల నుంచి వైదొలగాలనే మీ నిర్ణయాన్ని మేము గౌరవిస్తాం."ఇది విజయసాయి రాజీనామాపై వైసీపీ స్పందన. పార్టీ కీలక నేత, అందునా పార్లమెంటరీ పార్టీ నేత హఠాత్తుగా రాజీనామా చేయడంతో ఎలా స్పందించాలో వైసీపీకి అర్థం కాలేదా? లేక విజయసాయి ఎప్పుడు తప్పుకుంటాడని ఎదురుచూసిందా? అనేది చర్చనీయాంశంగా మారింది.విజయసాయిరెడ్డి వైసీపీలో నెంబర్ టు నేతగా గుర్తింపు పొందారు. ఆ పార్టీ అధినేత జగన్ కష్టసుఖాల్లో విజయసాయిరెడ్డి లేని సమయం లేదు. అలాంటి నేత హఠాత్తుగా పార్టీ నుంచి తప్పుకుంటానని ప్రకటించడంతో పార్టీ శ్రేణులు షాక్ తిన్నాయి. ఉరుములేని పిడుగులా విజయసాయి ఎందుకీ నిర్ణయం తీసుకున్నారని చర్చ జరిగింది. అయితే పార్టీ అధిష్టానం మాత్రం ఈ పరిణామాన్ని ముందే ఊహించినట్లు, ఆయన నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు ప్రకటించడం పట్ల ఆశ్చర్యం వ్యక్తమవుతోంది.

వైసీపీ తన ప్రకటనలో చెప్పినట్లు విజయసాయిరెడ్డి ఆ పార్టీకి కచ్చితంగా మూల స్తంభమే. ఏ అంశానికైనా మంచి చెడు అన్నట్లు విజయసాయి వల్ల ఆ పార్టీకి లాభమూ, నష్టమూ జరిగి ఉండొచ్చు. కానీ అది ఆ పార్టీ అంతర్గత విషయం. పార్టీలో ఓ ఉన్నతస్థాయి నేత అనూహ్యంగా అస్త్ర సన్యాసం చేయడం, దాన్ని పార్టీ నిలువరించే ప్రయత్నం చేయకపోవడం వల్ల కార్యకర్తల మనోధైర్యాన్ని దెబ్బతిస్తుందనే అభిప్రాయమూ వ్యక్తమవుతోంది. పార్టీ కోసం ఎంతో చేసిన విజయసాయిరెడ్డి వంటి వారినే కాపాడుకోలేకపోతే, మనకి ఎవరు దిక్కు అవుతారని దిగువస్థాయిలో ఆందోళన వ్యక్తమవుతోంది.విజయసాయిరెడ్డి రాజీనామాపై వైసీపీ అధిష్టానం తగిన రీతిలో స్పందించలేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. పార్టీ అధినేత అందుబాటులో లేకపోయినా, మిగిలిన సీనియర్ నేతలైనా ఆయనతో మాట్లాడాలితే బాగుండేదని అంటున్నారు. పార్టీలో ముఖ్య నేతలైన సజ్జల రామక్రిష్ణారెడ్డి, బొత్స సత్యానారాయణ, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, అవినాశ్ రెడ్డి, మిథున్ రెడ్డి వంటి వారు ఏ మాత్రం చలించకపోవడంతో వైసీపీ పెద్దలకు తెలిసే విజయసాయిరెడ్డి తప్పుకున్నారనే అభిప్రాయాన్ని కలిగించినట్లైందని అంటున్నారు.విజయాసాయి రాజకీయ సన్యాసానికి ఆయన బెబుతున్న కారణాలు ఎంతవరకు వాస్తవమున్నదో కానీ, ప్రభుత్వ చర్యలకు భయపడే ఆయన రాజకీయాలకు దూరమయ్యారనే ఎక్కువ మంది అనుకుంటున్నారు. కాకినాడ పోర్టు వ్యవహారంతోపాటు మద్యం, మైనింగ్, ఇసుక కుంభకోణాల్లో ఆయనపై కేసులు కత్తి వేలాడుతోందని చెబుతున్నారు. కాకినాడ పోర్టు ఇష్యూలో విజయసాయి వియ్యంకులు కూడా ఇరుక్కోవడం వారిని కాపాడే ప్రతయ్నంలో విజయసాయి విఫలమవడంతోనే ప్రధానంగా ఆయన రాజకీయాల నుంచి వైదొలగాల్సివచ్చిందంటున్నారు. ఈ విషయంపై వైసీపీ అధిష్టానానికి ముందే సమాచారం ఉన్నా తగిన భరోసా ఇవ్వలేకపోయిందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనా విఎస్ఆర్ రాజకీయ సన్యాసం వైసీపీపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## మంత్రుల పనితీరుపై చంద్రబాబు ఆరా?




కూటమి ప్రభుత్వంలో మంత్రుల పనితీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోకస్ చేస్తున్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలల్లోనే కొందరిపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. స్థాయికి తగ్గ పనితీరు కనబరడం లేదని, జిల్లాల్లో పార్టీని ఏకతాటిపై నడపలేకపోతున్నారని చాలా మందిపై ఆరోపణలు ఉన్నాయి. ఇక ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా కొందరి తీరుపై సంతృప్తికరంగా లేరని చెబుతున్నారు. మంత్రివర్గ సమావేశాల్లో ఒకరిద్దరిపై సీఎం చూచాయగా చెప్పిచూశారు. ఇదే సమయంలో మొత్తం మంత్రివర్గంలో ఎవరెవరు ఏమేం చేస్తున్నారో తెలుసుకునేందుకు రహస్యంగా సర్వే చేస్తున్నట్లు చెబుతున్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం పనితీరు ఎప్పుడూ విలక్షణంగా ఉంటుంది. మంత్రులకు పూర్తి స్వేచ్ఛనిస్తూనే వారిపై డేగలా నిఘా వేస్తుంటారు సీఎం. మంత్రుల పనితీరుపై ఎప్పటికప్పుడు రిపోర్టులు తెచ్చుకుంటూ ఇంకా మెరుగైన ఫలితాల సాధన కోసం సూచనలు చేస్తుంటారు. ఇందుకోసం ప్రభుత్వ సేవలపై తరుచుగా సర్వేలు చేయించడంతోపాటు ఇంటెలిజెన్స్, పార్టీ వర్గాల ద్వారా సమాచారం తెప్పించుకుంటుంటారు. అన్ని నివేదికలను భేరీజు వేసుకుని ప్రభుత్వంపై ఓ అంచనాకు వస్తుంటారు. ఈ క్రమంలోనే తనతో కలిసి పనిచేయడంలో వెనుకబడే మంత్రులు, ఎమ్మెల్యేలను అప్రమత్తం చేస్తుంటారు.ఇక కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలైంది. చంద్రబాబు గత ప్రభుత్వాలకు ప్రస్తుతానికి ఎంతో వ్యత్యాసం ఉంది. ఎన్నడూ లేనట్లు రికార్డు మెజార్టీతో గెలిచిన కూటమి రాష్ట్రాన్ని గాడిలో పెట్టేలా సమర్థంగా పనిచేయాల్సివుంది. ఈ విషయంలో రాజీపడకుండా పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు తన సహచరులను కోరుతున్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ తోపాటు ఒకరిద్దరు ఈ విషయంలో ముఖ్యమంత్రి అంచనాలకు తగ్గట్టు రాణిస్తుంటే, కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సీఎం భావిస్తున్నారు. ఈ విషయాన్ని క్యాబినెట్ భేటీలో ఆయా నేతలకు స్పష్టంగా తెలియజేశారు.

ఈ నేపథ్యంలో మంత్రులు, వారి శాఖల్లో పురోగతి ఎలా ఉందనే విషయాన్ని కూలంకుషంగా తెలుసుకోవాలని ముఖ్యమంత్రి కోరుకుంటున్నట్లు సమాచారం ఇందుకోసం జులై నుంచి డిసెంబర్ మధ్య శాఖల వారీగా చేపట్టిన పనులు, దానివల్ల చేకూరిన ప్రయోజనంపై నివేదికలు తెప్పించుకోవాలని నిర్ణయించారని అంటున్నారు. వీటి ద్వారా ఆయాశాఖల పనితీరుపై ఓ అంచనాకు రావాలని, ఇంకా లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయలేకపోతున్న వారికి మరోసారి చెప్పి చూడాలని ముఖ్యమంత్రి ఆలోచనగా ఉందంటున్నారు. ఏదిఏమైనా ముఖ్యమంత్రి వైఖరిని గమనిస్తే మంత్రుల్లో సమర్థత చూపలేని వారిపై యాక్షన్ దగ్గరలోనే ఉందనిపిస్తోందని సమాచారం.

## లోకేశ్, పవన్ భాయి... భాయీ.. డిప్యూటీ సీఎం లొల్లి ఉత్తిదేనా?

కూటమి ప్రభుత్వంలో చిచ్చు రేగుతోందంటూ వస్తున్న వార్తలన్నీ వదంతులేనని మరోసారి తేలిపోయింది. ఇటీవల కాలంలో కూటమిలో ముఖ్యనేతలు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, టీడీపీ యువనేత లోకేశ్ అభిమానుల మధ్య సోషల్ మీడియాలో జరుగుతున్న వాగ్యుద్ధానికి ఎండ్ కార్డ్ పడింది. ఇక ఈ ఇద్దరు నేతలు రిపబ్లిక్ డే పరేడ్ లో కలుసుకోవడం, మనసువిప్పి మాట్లాడుకోవడంతో ఇరుపార్టీల కార్యకర్తలు ఊపిరిపీల్చుకున్నారు.రిపబ్లిక్ డే పరేడ్ సందర్భంగా యువనేత లోకేశ్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కలుసుకున్నారు. ఇద్దరూ హాయిగా నవ్వుతూ మాట్లాడుకోవడంతో ఇటీవల జరుగుతున్న ప్రచారం ఆ ఇద్దరి సంబంధాల్లో ఎలాంటి ప్రభావం చూపలేదని స్పష్టమైంది. కూటమిలో ప్రస్తుతం జనసేనాని పవన్ ఒక్కరే డిప్యూటీ సీఎంగా ఉన్న విషయం తెలిసిందే. అయితే టీడీపీ యువనేత, రాష్ట్ర ఐటీ, హెచ్ఆర్డీ మంత్రి లోకేశ్ కు డిప్యుటీ సీఎం హెూదా ఇవ్వాలని ఆ పార్టీ నేతలు డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలోనే మొదలైన ఈ డిమాండ్.. దావోస్ వేదికగా కాబోయే సీఎం అనే వరకు వెళ్లింది.ఈ తరహా మాటలు కూటమిలో గ్యాప్ పెంచుతాయనే ఉద్దేశంతో ఇరుపార్టీల అధిష్టానాలు.. ఈ విషయంలో ఎవరూ మాట్లాడొద్దంటూ హుకుం జారీచేయడంతో ఆగిపోయాయి. ఇక సోషల్ మీడియాలో మాత్రం ఇద్దరు నేతల అభిమానులు మాత్రం వాదోపవాదాలు కొనసాగిస్తూనే ఉన్నారు. దీనివల్ల భవిష్యత్లో ఇబ్బందులు తప్పవని కూటమిలో భయాందోళన వ్యక్తమవుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఇద్దరు నేతలు ఓ చోట కలుసుకోవడం, హాయిగా మాట్లాడుకోవడం.. మేమిద్దరం ఒక్కటిగానే ఉన్నామనే సంకేతాలివ్వడంతో వివాదం కాస్త టీ కప్పులో తుఫాన్ లా సమసిపోయిందంటున్నారు.



## బాత్ రూమ్ లో సీసీ కెమెరా... దిమ్మతిరిగే ట్విస్ట్ ఇచ్చిన మహిళ!



సెక్యూరిటీ విషయంలోనూ, పోలీసులకు నేర దర్యాప్తుల్లోనూ ఎంతో సహకరించే సీసీ కెమెరాలను చాలా మంది తప్పుడు పనులకు ఉపయోగిస్తుంటారనే సంగతి తెలిసిందే. ఈ ప్రపంచంలో ఏ కొత్త ఇన్నోవేషన్ వచ్చినా.. దాన్ని తప్పుడుగా ఎలా వాడొచ్చు అనే ఆలోచనలతో ఓ బ్యాచ్ ఎప్పుడూ బిజీగా ఉంటుందని చెబుతారు. అది సోషల్ మీడియా అయినా.. సెల్ ఫోన్ అయినా!ఈ క్రమంలో సీసీ కెమెరాలను అలానే వాడుతుంది ఓ బ్యాచ్! ఇళ్లు, ఆఫీసులు, షాపింగ్ మాళ్లు, రోడ్లు, రద్ది ప్రదేశాలలో సీసీకెమెరాలు ప్రజలకు ఎంతో సెక్యూరిటీగా ఉంటాయని చెబుతారు. అయితే.. అలాంటి సీక్రెట్ కెమెరాలను మహిళల బాత్ రూమ్స్ లోనూ, షాపింగ్ మాల్స్ లోని ట్రైల్ రూమ్స్ లోనూ పెట్టి తప్పుడు పనులకు పాల్పడుతున్నారు కొంతమంది.ఈ నేపథ్యంలో ఓ మహిళ బాత్ రూమ్ లో పెట్టిన సీసీకెమెరా వ్యవహారం తాజాగా తెరపైకి వచ్చింది.. ఈ సమయంలో అనుమానితుడిని వెంటాడి పట్టుకుని, చితక్కొట్టేశారు ఆమె కుటుంబ సభ్యులు, స్నేహితులు. అయితే.. ఈ ఫైనల్ గా ఈ వ్యవహారంపై ఆమె ఇచ్చిన ట్విస్ట్ కి అంతా ఒక్కసారిగా షాకయ్యారు. ఆ కథేమిటో ఇప్పుడు చూద్దామ్...!అవును... బెంగళూరులో సినిమా షూటింగ్ తరహాలో ఓ సన్నివేశం జరిగింది. ఇందులో భాగంగా.. టూవీలర్ పై వెళ్తున్న ఓ యువకుడిని కొంతమంది వ్యక్తులు వెంటాడుతున్నారు. కార్లు, బైక్ లతో ఓ భారీ ఛేజింగ్ సీన్ ని తలపించేలా ఆ సన్నివేశం నడుస్తుంది. ఈ సమయంలో తప్పించుకునే క్రమంలో అలసిపోయిన యువకుడు.. బైక్ పై స్లిప్ అయ్యాడు.

అంతే... ఒక్కసారిగా ఆ యువకుడిని తరుముతున్నవారంతా చుట్టుముట్టారు.. బైక్లు, కార్లు దిగి వచ్చి అతడిని చితక్కొట్టేశారు. ఈ సమయంలో బాధిత మహిళగా చెబుతున్న ఆమె కూడా తన జీవితం నాశనం చేశావంటూ అతడిపై ఆగ్రహం వ్యక్తం చేసింది. అనంతరం ఆ యువకుడిని పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లారు.ఈ సమయంలో.. తన భార్యను ఇతడు నగ్నంగా చిత్రీకరించాడని ఓ వ్యక్తి పోలీసులకు చెప్పాడు. గ్రీజర్ రిపేర్ నెపంతో తమ ఇంట్లోకి వచ్చిన ఆ వ్యక్తి.. తమ బాత్ రూమ్ లో సీసీ కెమెరా పెట్టాడని పోలీసులకు వెల్లడించాడు. ఈ విషయాన్ని తన భార్యే స్వయంగా తనకు చెప్పినట్లు పోలీసులకు వివరించాడు.అయితే... గ్రీజర్ లో సీసీ కెమెరాలు పెట్టడం ఎలా వీలవుతుంది.. గ్రీజర్ ను ఒక్కసారి స్విచ్ ఆన్ చేస్తే విపరీతంగా వేడెక్కుతుంది కదా.. అనే సందేహాలు రావడంతో పోలీసులు సదరు మహిళను ప్రశ్నించడం మొదలుపెట్టారు. ఈ సమయంలో తొలుత కాస్త తటపాయించినా.. కాస్త గట్టిగా అడిగే సరికి అసలు విషయం చెప్పింది.ఇందులో భాగంగా... నిందితుడికి, త్నకు వివాహేతర సంబంధం ఉందని వెల్లడించింది. ఈ క్రమంలో అతడి కోరిక మేరకే తాను వీడియోను రికార్డ్ చేసి పంపినట్లు ఒప్పుకుందని అంటున్నారు. ఆ వీడియో కంటపడటంతో తన భర్త వద్ద ఇలా ప్లేట్ ఫిరాయించినట్లు ఒప్పుకుందని అంటున్నారు. దీంతో... అక్కడున్నవారందరికీ దిమ్మతిరిగిందని అంటున్నారు.


## ఎలా స్పందించాలో అర్థం కాలేదా? విజయసాయి రాజీనామాపై డైలమాలో వైసీపీ



"మేమే మీ నిర్ణయాన్ని ఆమోదించనప్పటికీ, ఇప్పటికీ మిమ్మలను గౌరవిస్తాం. మా పార్టీ ఆవిర్భావం నుంచి మీరు మా పార్టీకి బలమైన మూల స్తంభాల్లో ఒకరు. కష్ట సమయాల్లోనూ.. విజయాల్లో.. రెండింటిలోనూ మాతో నిలబడి ఉన్నారు. రాజకీయాల నుంచి వైదొలగాలనే మీ నిర్ణయాన్ని మేము గౌరవిస్తాం."ఇది విజయసాయి రాజీనామాపై వైసీపీ స్పందన. పార్టీ కీలక నేత, అందునా పార్లమెంటరీ పార్టీ నేత హఠాత్తుగా రాజీనామా చేయడంతో ఎలా స్పందించాలో వైసీపీకి అర్థం కాలేదా? లేక విజయసాయి ఎప్పుడు తప్పుకుంటాడని ఎదురుచూసిందా? అనేది చర్చనీయాంశంగా మారింది.విజయసాయిరెడ్డి వైసీపీలో నెంబర్ టు నేతగా గుర్తింపు పొందారు. ఆ పార్టీ అధినేత జగన్ కష్టసుఖాల్లో విజయసాయిరెడ్డి లేని సమయం లేదు. అలాంటి నేత హఠాత్తుగా పార్టీ నుంచి తప్పుకుంటానని ప్రకటించడంతో పార్టీ శ్రేణులు షాక్ తిన్నాయి. ఉరుములేని పిడుగులా విజయసాయి ఎందుకీ నిర్ణయం తీసుకున్నారని చర్చ జరిగింది. అయితే పార్టీ అధిష్టానం మాత్రం ఈ పరిణామాన్ని ముందే ఊహించినట్లు, ఆయన నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు ప్రకటించడం పట్ల ఆశ్చర్యం వ్యక్తమవుతోంది.

వైసీపీ తన ప్రకటనలో చెప్పినట్లు విజయసాయిరెడ్డి ఆ పార్టీకి కచ్చితంగా మూల స్తంభమే. ఏ అంశానికైనా మంచి చెడు అన్నట్లు విజయసాయి వల్ల ఆ పార్టీకి లాభమూ, నష్టమూ జరిగి ఉండొచ్చు. కానీ అది ఆ పార్టీ అంతర్గత విషయం. పార్టీలో ఓ ఉన్నతస్థాయి నేత అనూహ్యంగా అస్త్ర సన్యాసం చేయడం, దాన్ని పార్టీ నిలువరించే ప్రయత్నం చేయకపోవడం వల్ల కార్యకర్తల మనోధైర్యాన్ని దెబ్బతిస్తుందనే అభిప్రాయమూ వ్యక్తమవుతోంది. పార్టీ కోసం ఎంతో చేసిన విజయసాయిరెడ్డి వంటి వారినే కాపాడుకోలేకపోతే, మనకి ఎవరు దిక్కు అవుతారని దిగువస్థాయిలో ఆందోళన వ్యక్తమవుతోంది.విజయసాయిరెడ్డి రాజీనామాపై వైసీపీ అధిష్టానం తగిన రీతిలో స్పందించలేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. పార్టీ అధినేత అందుబాటులో లేకపోయినా, మిగిలిన సీనియర్ నేతలైనా ఆయనతో మాట్లాడాలితే బాగుండేదని అంటున్నారు. పార్టీలో ముఖ్య నేతలైన సజ్జల రామక్రిష్ణారెడ్డి, బొత్స సత్యానారాయణ, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, అవినాశ్ రెడ్డి, మిథున్ రెడ్డి వంటి వారు ఏ మాత్రం చలించకపోవడంతో వైసీపీ పెద్దలకు తెలిసే విజయసాయిరెడ్డి తప్పుకున్నారనే అభిప్రాయాన్ని కలిగించినట్లైందని అంటున్నారు.విజయాసాయి రాజకీయ సన్యాసానికి ఆయన బెబుతున్న కారణాలు ఎంతవరకు వాస్తవమున్నదో కానీ, ప్రభుత్వ చర్యలకు భయపడే ఆయన రాజకీయాలకు దూరమయ్యారనే ఎక్కువ మంది అనుకుంటున్నారు. కాకినాడ పోర్టు వ్యవహారంతోపాటు మద్యం, మైనింగ్, ఇసుక కుంభకోణాల్లో ఆయనపై కేసులు కత్తి వేలాడుతోందని చెబుతున్నారు. కాకినాడ పోర్టు ఇష్యూలో విజయసాయి వియ్యంకులు కూడా ఇరుక్కోవడం వారిని కాపాడే ప్రతయ్నంలో విజయసాయి విఫలమవడంతోనే ప్రధానంగా ఆయన రాజకీయాల నుంచి వైదొలగాల్సివచ్చిందంటున్నారు. ఈ విషయంపై వైసీపీ అధిష్టానానికి ముందే సమాచారం ఉన్నా తగిన భరోసా ఇవ్వలేకపోయిందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనా విఎస్ఆర్ రాజకీయ సన్యాసం వైసీపీపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.


## త్వరలో కొత్త బడ్జెట్... ఐటీ విధానంపై ఎస్బీఐ రీసెర్చ్ కీలక నివేదిక!

ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టనున్న సంగతి తెలిసిందే. ఈ సమయంలో ఇప్పటికే పన్ను చెల్లింపుదారుల నుంచి పలు రకాల సూచనలు, విన్నపాలు వినిపిస్తున్నాయి. ఇందులో భాగంగా... రాబోయే బడ్జెట్ లో ఆదాయపు పన్ను రేట్లు తగ్గాలని అత్యధిక వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులు కోరుకుంటున్నట్లు ఓ సర్వే తెలిపింది.

ఈ మేరకు.. గ్రాంట్ థోంటన్ భారత్ ప్రీ-బడ్జెట్ సర్వేలో సుమారు 57 శాతం మందిది ఇదే మాట అని చెబుతున్నారు. ఈ సమయంలో వ్యక్తిగత పన్ను చెల్లింపుదారుల్లో 72 శాతం మంది కొత్త ఆదాయ పన్ను విధానాన్నే ఎంచుకుంటున్నారని సర్వే తెలిపింది. ఈ నేపథ్యంలో తాజాగా ఇదే విషయాలు వెల్లడిస్తూ ఎస్బీఐ రీసెర్చ్ నివేదిక వెల్లడైంది.

అవును... మరో నాలుగైదు రోజుల్లో ఆర్థిక మంత్రి కొత్త బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో ఎస్బీఐ రీసెర్చ్ నివేదిక తెరపైకి వచ్చింది. ఈ రీసెర్చ్ కీలక ప్రతిపాదనలు చేసింది. ఇందులో భాగంగా.. ఈ బడ్జెట్ లో పాత ఆదాయపు పన్ను చెల్లింపు విధానంలో ఉన్న రాయితీలన్నింటినీ తొలగించడమే కాకుండా.. పూర్తిగా కొత్త పన్ను విధానం అమలు చేయాలని ప్రతిపాదించింది.ఇదే సమయంలో... నేషనల్ పెన్షన్స్ సిస్టమ్ (ఎన్.పీ.ఎస్) మినహాయింపు పరిమితిని రూ.50,000 నుంచి రు.1 లక్షలు పెంచాలని.. హెల్త్ ఇన్స్యూరెన్స్ ప్రీమియం పరిమితిని రూ.25,000 నుంచి రూ.50,000కు పెంచాలని ఎస్బీఐ రీసెర్చ్ ప్రతిపాదించింది. ఇదే సమయంలో.. రూ.10-15 లక్షల మధ్య ఆదాయంపై పన్ను భారాన్ని 15 శాతానికి తగ్గించాలని సూచించింది.

అదే విధంగా... సేవింగ్స్ అకౌంట్ లపై లభించే వడ్డీ ఆదాయంపై పన్ను మినహాయింపు పరిమితిని రూ.20,000కు పెంచాలని ఎస్బీఐ రీసెర్చ్ ప్రతిపాదించింది. ఈ మార్పులు చేయడం వల్ల ప్రభుత్వానికి సుమారు రు.50,000 కోట్ల మేర ఆదాయం తగ్గుతుందని.. ఇది జీడీపీలో 0.14 శాతానికి సమానమని వెల్లడించింది.

అయినప్పటికీ... ఈ తరహా మార్పుల వల్ల ఆదాయపు పన్ను చెల్లింపులు పెరగటంతో పాటు ప్రజల వద్ద ఆదాయాల్లోనూ కొంతం మిగులు ఏర్పడుతుందని.. ఫలితంగా వినియోగం పెరుగుతుందని.. తద్వారా ఆర్థిక వ్యవస్థకు మేలు జరుగుతుందని నివేదిక అభిప్రాయపడింది.

# రోహిత్‌శర్మను కలిసేందుకు మైదానంలోకి పరుగెత్తుకొచ్చిన అభిమాని..

**రంజీల బాట పట్టిన టీమిండియా స్టార్ ఆటగాళ్లు**

**ముంబైకి ప్రాతినిధ్యం వహిస్తున్న రోహిత్, యశస్వి, శ్రేయాస్ అయ్యర్**

**మిడాన్‌లో ఫీల్డింగ్ చేస్తున్న రోహిత్‌ను కలిసేందుకు అభిమాని పరుగులు**

**పట్టుకుని బయటకు తీసుకెళ్లిన సెక్యూరిటీ సిబ్బంది**



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా సారథి రోహిత్‌శర్మకు ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. స్టార్ ఆటగాళ్లు ఇటీవల తరచుగా విఫలం అవుతుండటంతో బీసీసీఐ ఆదేశాల మేరకు రంజీల్లో ఆడుతున్నారు. ఈ క్రమంలో ముంబై తరపున బరిలోకి దిగిన రోహిత్‌ను చూసేందుకు ఫ్యాన్స్ ఎగబడ్డారు. ఓ అభిమాని అయితే రోహిత్‌ను కలిసేందుకు స్టేడియంలోకి దూసుకొచ్చాడు.

ముంబైలోని బీకేసీ గ్రౌండ్‌లో ముంబై-జమ్మూకశ్మీర్ జట్లు తలపడుతున్నాయి. రోహిత్, యశస్వి జైస్వాల్, శ్రేయాస్ అయ్యర్ వంటి ఆటగాళ్లు ముంబైకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దాదాపు పదేళ్ల తర్వాత దేశవాళీ క్రికెట్‌లో ఆడుతున్న రోహిత్‌ను చూసేందుకు అభిమానులు పోటెత్తారు. ఈ క్రమంలో ఓ అభిమాని రోహిత్‌ను కలిసేందుకు మైదానంలోకి పరిగెత్తుకుంటూ వచ్చాడు. మిడాన్‌లో ఫీల్డింగ్ చేస్తున్న రోహిత్ వద్దకు వచ్చి మొత్తానికి రోహిత్‌ను కలిశాడు. గమనించిన సెక్యూరిటీ సిబ్బంది అతడిని పట్టుకుని బయటకు తీసుకెళ్లారు. కాగా, రంజీల్లోనూ రోహిత్ నాసిరకం బ్యాటింగ్ కొనసాగుతోంది. తొలి ఇన్నింగ్స్‌లో 3 పరుగులు మాత్రమే చేసిన రోహిత్, రెండో ఇన్నింగ్స్‌లో 28 పరుగులు చేశాడు. యశస్వి జైస్వాల్ కూడా నిరాశపరిచాడు. తొలి ఇన్నింగ్స్‌లో 4, రెండో ఇన్నింగ్స్‌లో 26 పరుగులు మాత్రమే చేశాడు. కాగా, ఈ మ్యాచ్‌లో జమ్మూకశ్మీర్ విజయం సాధించింది.

# అండర్-19 ప్రపంచకప్.. సెమీ ఫైనల్‌కు దూసుకెళ్లిన టీమిండియా

**హైదరాబాద్ పెన్ పవర్:** అండర్-19 ప్రపంచకప్ ఓ భారత మహిళలు సత్తా చాటుతున్నారు. ఆదివారం(జనవరి 26) బంగ్లాదేశ్ పై సూపర్ సిక్స్ మ్యాచ్‌లో భారత్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ గెలుపుతో టీమిండియా సెమీ ఫైనల్ కు దూసుకెళ్లింది. బంగ్లాదేశ్ విధించిన 65 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని 2 వికెట్లు కోల్పోయి 7.1 ఓవర్లలో ఛేజ్ చేసి విజయాన్ని అందుకుంది. ఓపెనర్ త్రిష 31 బంతుల్లో 40 పరుగులు చేసి మ్యాచ్ ను త్వరగా ముగించింది. టోర్నీలో భారత్‌కు ఇది వరుసగా నాలుగో విజయం. భారత్ చివరి సూపర్ సిక్స్ లో భాగంగా తమ తర్వాత మ్యాచ్ మంగళవారం (జనవరి 28) స్కాట్లాండ్‌తో తలపడుతుంది.

అంతకముందు మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ భారత బౌలర్ల ధాటికి కేవలం 64 పరుగులకే ఆలౌట్ అయింది. వైష్ణవి శర్మ మరోసారి విజృంభించి ప్రత్యర్థి పతనాన్ని శాసించింది. నాలుగు ఓవర్లలో కేవలం 15 పరుగులే ఇచ్చి 3 కీలక వికెట్లు పడగొట్టింది. బంగ్లాదేశ్ టాప్ 5 బ్యాటర్లు సింగిల్ డిజిట్ కే పరిమితమయ్యారు. సుమయ్య అక్తేర్ 21 పరుగులు చేసి ఆ జట్టు పరువు కాపాడింది. వైష్ణవి శర్మకు ప్లేయర్ అవార్డు లభించింది.



# ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్ విజేత సిన్నర్.. ఫైనల్లో జ్వెరేవ్ చిత్తు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్ ను టాప్ సీడ్ సిన్నర్ దక్కించుకున్నాడు. ఆదివారం(జనవరి 26) జరిగిన ఫైనల్లో అలెగ్జాండర్ జ్వెరేవ్ పై వరుస సెట్లలో గెలిచి ఛాంపియన్ గా అవతరించాడు. ఏకపక్షంగా సాగిన ఫైనల్లో 6-3, 7-6(7-4), 6-3 తేడాతో జ్వెరేవ్ ను మట్టికరిపంచాడు. సిన్నర్ కు ఇది వరుసగా రెండో ఆస్ట్రేలియన్ ఓపెన్ కావడం విశేషం. 2024 ఆస్ట్రేలియన్ ఓపెన్ లో మెద్వదేవ్ పై 5 సెట్లలో పోరులో సిన్నర్ విజయం సాధించాడు. ఓవరాల్ గా సిన్నర్ కెరీర్ లో ఇది మూడో గ్రాండ్ స్లామ్ టైటిల్. అంతకముందు 2024లో ఆస్ట్రేలియన్ ఓపెన్, యూఎస్ గ్రాండ్ స్లామ్ టైటిల్స్ గెలిచాడు. టాప్ సీడ్ గా ఎన్నో అంచానాలు మధ్య ఈ టోర్నీలో బరిలోకి దిగిన సిన్నర్..ఫైనల్లో కూడా అదే జోరును కొనసాగించాడు. తొలి సెట్ లో ఎనిమిదో గేమ్ లో జ్వెరేవ్ సర్వీస్ బ్రేక్ చేసి 5-3 ఆధిక్యంలోకి దూసుకెళ్లాడు. పదో గేమ్ లో తన సర్వీస్ నిలబెట్టుకొని 6-4 తేడాతో తొలి సెట్ నెగ్గాడు. రెండో సెట్ లో జ్వెరేవ్ ప్రతిఘటించడంతో సెట్ టై బ్రేక్ కు దారి తీసింది. టై బ్రేక్ లో 4-4 తో సమంగా ఉన్నపుడు కీలక దశలో సిన్నర్ వరుసగా మూడు పాయింట్స్ గెలిచి రెండో సెట్ కైవసం చేసుకున్నాడు. మూడో సెట్ లోనూ సిన్నర్ హవా కొనసాగింది. ఆరో గేమ్ లో జ్వెరేవ్ సర్వీస్ బ్రేక్ చేసి 4-2 ఆధిక్యంలోకి వెళ్ళాడు. చివరి రెండు తన సర్వీస్ లను నిలబెట్టుకొని 6-4 తేడాతో సెట్ తో పాటు మ్యాచ్ ను.. టైటిల్ ను గెలుచుకున్నాడు.

మరోవైపు తొలి గ్రాండ్ స్లామ్ టైటిల్ అందుకోవాలని ఆశించిన జ్వెరేవ్ కు నిరాశ తప్పలేదు. ఫైనల్ కు చేరే క్రమంలో అద్భుతంగా ఆడిన ఈ జర్మన్.. ఫైనల్లో తేలిపోయాడు. ఈ మ్యాచ్ లో సిన్నర్ మొత్తం 6 ఏస్ లు కొడితే.. జ్వెరేవ్ ఏకంగా 12 ఏస్ లు కొట్టడం విశేషం. అయితే మ్యాచ్ లో పదే పదే అనవసర తప్పిదాలు చేస్తూ జ్వెరేవ్ మూల్యం చెల్లించుకున్నాడు. మ్యాచ్ మొత్తం లో సిన్నర్ రెండు సార్లు జ్వెరేవ్ సర్వీస్ బ్రేక్ చేశాడు.

# సిద్ధి యొక్క డింపుల్స్ మరియు లెహంగా పర్ఫెక్ట్ పెయిర్ మేక్



# సెల్లార్‌లో కిల్లర్ ఫోజులతో రెచ్చిపోయిన ఖుషి



హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ గురించి అందరికీ తెలిసిందే. ఒకప్పుడు టాలీవుడ్ సినీ ఇండస్ట్రీని ఓ రేంజ్ లో ఏలిన ముద్దుగుమ్మ తన యాక్టింగ్ తో మంచి ఫ్యాన్ బేస్ సంపాదించుకున్నారు. దాదాపు తెలుగులో అందరి స్టార్ హీరోలతో నటించి మెప్పించారు. బాక్సాఫీస్ వద్ద అనేక హిట్స్ అందుకుని సత్తా చాటారు రకుల్. అయితే రకుల్.. తెలుగు సినిమా చేసి చాలా గ్యాప్ వచ్చేసింది. మూడేళ్లు దాటిపోయింది. చివరగా 2021లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన కొండపొలం మూవీలో కనిపించారు. ఆ తర్వాత ఒక్క తెలుగు చిత్రంలో కూడా సందడి చేయలేదు. ఇప్పుడు బాలీవుడ్ లో బిజీగా గడుపుతూ వరుస చిత్రాలు చేస్తున్నారు. కానీ 2024లో రకుల్.. తన సినిమాలతో మెప్పించలేకపోయారు. అటు నార్త్.. ఇటు సౌత్.. ఎక్కడా కూడా ఆమె సౌండ్ వినిపించలేదు. కోలీవుడ్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహించిన భారతీయుడు-2 మూవీతో తెలుగు, తమిళ భాషల్లో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. కానీ అనుకున్న స్థాయిలో హిట్ అందుకోలేకపోయారు.

కోలీవుడ్ మూవీ అయలాన్ కూడా నిరాశపరిచింది. అయితే ఆ రెండు సినిమాలు కూడా ఎప్పుడో రిలీజ్ కావాల్సి ఉండగా.. అనేక కారణాల వల్ల వాయిదా పడ్డాయి. చివరకు 2024లో రిలీజ్ అయ్యాయి. కానీ రకుల్ కు నిరాశ ఎదురయ్యేలా చేశాయి. అయితే ప్రస్తుతం నార్త్ లో మూడు సినిమాల్లో నటిస్తున్నారు రకుల్ ప్రీత్ సింగ్.దే దే ప్యార్ దే 2, మేరీ హస్బెండ్ కీ బీవీ, అమీరీ సినిమాల్లో రకుల్ నటిస్తుండగా.. ఆ చిత్రాల్లో ఆమె రోల్స్ చాలా కొత్తగా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఆ మూడు సినిమాలు కూడా 2025లోనే ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. అదే సమయంలో సౌత్ లో ఆమె యాక్ట్ చేసిన భారతీయుడు-3.. విడుదలకు సిద్ధంగా ఉంది.ఓటీటీలో నేరుగా రిలీజ్ అవుతుందని వార్తలు వచ్చినా.. రీసెంట్ గా థియేటర్లలోనే భారతీయుడు-3 విడుదల అవుతుందని శంకర్ క్లారిటీ ఇచ్చారు. 2025లోనే రిలీజ్ కానుంది ఆ చిత్రం కూడా. అలా కొత్త ఏడాదిలో రకుల్ ప్రీత్ సింగ్ బౌన్స్ బ్యాక్ ఇవ్వాలని చూస్తున్నారు. మంచి హిట్స్ అందుకోవాలని తహతహలాడుతున్నారు. మరి రకుల్ కొత్త చిత్రాలు ఎలా ఉంటాయో? ఆమె ఎలాంటి హిట్స్ అందుకుంటారో వేచి చూడాలి.



**రిప్తీ డిమ్రీ యొక్క దుస్తులు చూడటానికి చాలా ఆనందంగా ఉన్నాయి**

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com